# తానా పత్రిక

# Telugu Association of North America

❖ Volume - 30 ❖ Issue - 6 ❖ April 2023



**We congratulate**

# TANA

**on it's**

**Successful completion of**

## 22nd National Conference

A real estate investment firm that prides itself on expanding your investment portfolio while standing firm on our commitment to grow with you.



ilan™

**Chowdary 'Charlie' Yalamanchili, President**

www.ilaninvestments.com • charlie.yalamanchili@ilaninvestments.com

(281) 444-1585 Phone • (832) 415-0333 Fax

4420 Cypress Creek Parkway • Houston, TX 77068

EQUAL HOUSING OPPORTUNITY

# TELUGU ASSOCIATION OF NORTH AMERICA

A 501(c)(3) Certified Nonprofit Organization - Tax ID - 36-3060732
26233 Taft RD, Novi, MI 48374

# ఉత్తర అమెరికా తెలుగు సంఘము

*Our Mission*

**"To identify and address social, cultural and educational needs of North American Telugu Community in particular and Telugu people in general"**

Volume-30 Issue-6
April 2023

*Editor*
**Sai Brahmanandam Gorti**
gorthib@gmail.com

*Associate Editor*
**Naveen Vasireddy** (India)
kathanaveen@gmail.com

The opinions expressed in TANA Patrika belong to the individual authors and do not necessarily reflect those of TANA or the Editorial Board.



*President*
**Anjaiah Chowdary Lavu**
(770) 235-2709; president@tana.org

*Executive Vice President*
**Niranjan Srungavarapu**
(248) 342-6872; evp@tana.org

*Immediate Past President*
**Jayasekhar Talluri**
(631) 523-1999; jaytalluri@yahoo.com

*Secretary*
**Sateesh Vemuri**
(925) 989-4536; secretary@tana.org

*Treasurer*
**Ashok Babu Kolla**
(270) 293-0003; treasurer@tana.org

*Joint Secretary*
**Murali Talluri**
(216) 255-7066; mthalluri@gmail.com

*Joint Treasurer*
**Bharath Maddineni**
(678) 772-1681; bmaddine@gmail.com

*Community Services Coordinator*
**Venkata (Raja) Kasukurthi**
(201) 270-8648; vkasukurthi@gmail.com

*Cultural Services Coordinator*
**Sirisha Tunuguntla**
(904) 294-5655; siri.usa15@gmail.com

*Women Services Coordinator*
**Uma Katiki**

*International Coordinator*
**Venkata Hiteshwar Vadlamudi**
hiteshvadlamudi@gmail.com


*Sports Coordinator*
**Shashank Yarlagadda**
6013450543; yshashi8@gmail.com

*Councilor-at-large*
**Lokesh Naidu Konidala**
(972) 853-7462; lokeshnaidu2000@gmail.com

*Chairman, Board of Directors*
**Dr. Hanumaiah Bandla**
(248) 788-9522

*Chairman, Foundation*
**Venkataramana Yarlagadda**
(601) 212-3298

*Regional Coordinators*
**Nagamalleswara Panchumarthi**
Appalachian
**Srinivas Vuyyuru**
Capital
**Sateesh Kommana**
DFW
**Sunil Koganti**
Mid-Atlantic
**Hanumantha Cherukuri**
Midwest
**Pradeep Kumar Gaddam**
New England
**Vamsi Vasireddy**
New Jersey
**Dilipkumar Musunuru**
New York; 5167387994
**Srinivas Gogineni**
North
**Sai Bollineni**
North Central
**Padma Bhogavalli**
North West
**Ram Thota**
Northern CA; (408) 393-6782
**Ravi Vadlamudi**
Ohio Valley
**Sarit Kommineni**
Rocky Mountains
**Kishore Yarlagadda**
South Central
**Venkata Ramana Meesala**
South East
**Ratna Gummadi**
South West; (713) 876-7919
**Prathap Cherukuri**
Southern CA







న్యూజెర్సీలో తానా
సన్నాహక సమావేశం
14

ఫిలడెల్ఫియాలో తానా
అంతర్జాతీయ మహిళా
దినోత్సవం
18





వంశీ-ఏవో కొన్ని గుర్తుకొస్తున్నాయి
ఆలాపన - 4
42

# ఇంకా...

Editorial ... 05
TANA President's Message ... 06
TANA Executive Committee ... 08
TANA Regional Coordinators ... 09
TANA Board of Directors ... 10
TANA Foundation ... 11
TANA Foundation Donation Form ... 12
మల్లాదివారి గిరిజాకల్యాణం యక్షగానం ... 22

కథ
మోహరుతువు
- డా॥ వి. చంద్రశేఖరరావు ... 30

కవితలు
అంచులు చిరిగిన వెన్నెల
- ఆశారాజు ... 52

2023 మొదటి మూడు నెలలు...
అనేక మైలురాళ్లు
- శ్రీ అట్లూరి & జలపతి ... 54



## సంపాదకీయం

**తా**నాపత్రిక పాఠకులకీ, సభ్యులకీ, అందరికీ శుభాకాంక్షలు!

ప్రతీ నెలా మొదటివారంలో పత్రిక తేవాలని అనుకోవడం, చివరకి యథాప్రకారం ఆలస్యం కావడం అలవాటైపోయింది. నెలాఖర్న- ప్రతీ నెల తీసుకొస్తున్నాం కదాని మాకు మేమే సర్దిచెప్పుకొని భుజాలు చరుచుకోవడం మినహాయించి మార్పు అయితే లేదు. వెతుక్కుంటే వెయ్యి కారణాలు; చెయ్యాలనుకున్న ధ్యేయం మాత్రం ఎప్పుడూ ఒంటరిదే.

ఈ ఏడాది అమెరికాలో వర్షాల హోరు. ప్రతీ ఏటా వర్షాలు తక్కువ, నీరుని ఆదా చెయ్యండి అని వినే అమెరికాలో నెలల తరబడి వర్షాలు కురిసాయి. ప్రకృతి పరవశించి పచ్చగా కళకళలాడుతోంది. కొండలన్నీ పూలతివాచీలు పరుచుకున్నాయి.

ప్రకృతి ఆరాధకులకి ఈసారి పంచవర్ణ వసంతం. ఎక్కడ చూసినా రంగురంగుల చెట్లూ, పూలూ! ముఖ్యంగా కాలిఫోర్నియాలో ఎక్కడ చూసినా రంగు రంగుల పుష్ప వసంతం (Super Bloom). ఈసారి ముఖచిత్రం కూడా అదే.

రెండేళ్లకోసారి నిర్వహించే తానా మహాసభలు జూలైలో జరుగుతాయి. ఈ సభలని ఎప్పటిలాగే ఘనంగా నిర్వహించడానికి ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి. కళలూ, సాహిత్యమూ, సినిమాలూ, ఆటలూ- ఇలా ఎన్నో అంశాలని వినోదభరితంగా జరపడానికి సన్నాహాలు మొదలయ్యాయి.

కార్యక్రమ వివరాలు వచ్చే నెల సంచికలో ప్రకటిస్తాము.

ఈ సంచికలో మల్లాది వారి గిరిజాకళ్యాణం యక్షగానంపై (రహస్యం సినిమాలోనిది) శ్రీమతి పంతుల సుధారాణి రాసిన వ్యాసాన్ని అందిస్తున్నాము. తప్పకుండా చదవాల్సిన వ్యాసం.

ప్రతీ నెలలాగే సినిమా దర్శకులు వంశీ సినిమా విశేషాలూ, కథలూ వున్నాయి.

ఈసారి తానా మహాసభలు ఫిలడెల్ఫియాలో జరుగుతున్నాయి. సాహిత్యాభిలాషులు అందరూ తప్పకుండా విచ్చేస్తారని ఆశిస్తూ...

అభినందనలతో...

సాయి బ్రహ్మానందం

# President's Message



**ANJAIAH CHOWDARY LAVU**
***President - 2021-23***

తానాపత్రిక పాఠకులకీ, సభ్యులకీ, అందరికీ శుభాకాంక్షలు!

తానా 23వ మహాసభలు జూలై 7,8,9 తేదీలలో ఫిలడెల్ఫియా నగరంలో నిర్వహించడానికి పెద్ద ఎత్తున సన్నాహాలు మొదలయ్యాయి. తెలుగు రాష్ట్రాలలో వివిధ రంగాలలో ఖ్యాతి చెందిన ప్రముఖులందరికీ ఈ సభలకి ఆహ్వానాలు అందించాము.

వివిధ అంశాలలో నవ్యనూతనంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు జరుగుతున్నాయి.

ఈ మహాసభలలో భాగంగా తెలుగులో నవలల పోటీల నిర్వహించాము. అలాగే అమెరికాలోని దాదాపు 18 నగరాలలో ఏప్రిల్, మే నెలల్లో ధీమ్ తానా పోటీలు నిర్వహిస్తున్నాము. ఏప్రిల్ నెలాఖరున అట్లాంటా నగరంలో ధీమ్ తానా మొదటి కార్యక్రమం ఘనంగా నిర్వహించాము.

ఈ పోటీలలో విజేతలు తానా మహాసభల్లో ప్రదర్శన ఇస్తారు.

తానా సభల నిర్వహణలో భాగంగా వివిధ నగరాలలో క్రికెట్, వాలీబాల్, త్రోబాల్ పోటీలతోపాటు ఇతర క్రీడలలోనూ పోటీలు నిర్వహిస్తున్నాము.

ఈ సభల కార్యక్రమ వివరాలూ, ఆహ్వానిత అతిథుల వివరాలూ మొదలైనవి https://tanaconference.org వెబ్‌సైట్‌లో పొందుపరిచాము. అలాగే ఈ సభలు వీక్షించడానికి టిక్కెట్లు కూడా ఈ సైట్‌లో లభిస్తాయి.

కార్యక్రమ వివరాలన్నీ ఎప్పటికప్పుడు ఈ వెబ్‌సైట్‌లో పొందుపరుస్తున్నాము.

ఈ సభల్లో సాంస్కృతిక కార్యక్రమాలు- అంటే కూచిపూడి, భరత నాట్యం, ఇంకా మిగిలిన కళల్లో పాల్గొనాలనుకునే ఆసక్తి ఉన్నవారు ఆయా అంశాల సమన్వయకర్తలని సంప్రదించవచ్చు.

అలాగే, ఈ సభల్లో వ్యాపార స్టాల్స్ కావాలనుకొన్నవారు కూడా ఈ సైటులో నిర్వాహకులని సంప్రదించవచ్చు.

తానా మహాసభల నిమిత్తమై పలు నగరాల్లో తానా క్యారీ పోటీలని కూడా నిర్వహిస్తున్నాము.

ఇవి కాకుండా తానా పాఠశాల వచ్చే సంవత్సరం అడ్మిషన్లు మొదలయ్యాయి. ఆసక్తి ఉన్నవారు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.

తెలుగు రాష్ట్రాలలో ప్రతీ నెలా నేత్ర శిబిరాలని నిర్వహించాము.

అంతేకాక, వివిధ సాంస్కృతిక, సాహిత్య కార్యక్రమాలు జరుపుకున్నాము. తానా సాహిత్యవేదిక ద్వారా తెలుగు నాటకరంగ సాహిత్యం మీద మంచి కార్యక్రమం నిర్వహించాము.

సిరివెన్నెల సాహిత్య పురస్కారం 2023 కోసం తెలుగు పద్యకావ్యాలు, గేయ కావ్యాల పోటీలు నిర్వహిస్తున్నాము. ఈ పోటీకి లక్ష రూపాయలు నగదు బహుమతిగా అందిస్తున్నాము.

మీరందరూ తానా సభలకి విచ్చేసి సభలను జయప్రదం చేస్తారని ఆశిస్తున్నాను.

ఈ సభలు అమెరికాలో వున్న తెలుగువారందరివీ- మీవీ, మావీ, మనందరివీ... తానా సభలకి విచ్చేయండి.

అందరం కలిసి ఒక తెలుగు ఉత్సవంలా జరుపుకుందాం.

మీ

అంజయ్య చౌదరి లావు

# TANA EXECUTIVE COMMITTEE - 2021-2023


**Anjaiah Chowdary Lavu**
*President*


**Niranjan Srungavarapu**
*Executive Vice President*


**Jayasekhar Talluri**
*Past President*


**Sateesh Kumar Vemuri**
*Secretary*


**Ashok Babu Kolla**
*Treasurer*


**Murali Talluri**
*Joint Secretary*


**Bharath Maddineni**
*Joint Treasurer*


**Venkata (Raja) Kasukurthi**
*Community Service Coordinator*


**Sirisha Tunuguntla**
*Cultural Service Coordinator*


**Uma Katiki**
*Women Services Coordinator*


**Lokesh Naidu Konidala**
*Councilor-at-Large*


**Venkata Hiteshwar Vadlamudi**
*International Coordinator*



**Shashank Yarlagadda**
*Sports Coordinator*



**Tagore Mallineni**
*Media Coordinator*


**Srinivas Kukatla**
*Event Coordinator*


**Srinivas Yalavarthy**
*Membership Benefits Coordinator*


**Suresh Kakarla**
*Team Square Chair*




**Venkataramana Yarlagadda**
*Ex-Officio Member*
*Chairman, TANA Foundation*

# REGIONAL COORDINATORS



**Nagamalleswara Panchumarthi**
*Appalachian*



**Srinivas Vuyyuru**
*Capital*



**Sateesh Kommana**
*DFW*



**Sunil Koganti**
*Mid-Atlantic*



**Hanumantha Cherukuri**
*Midwest*



**Pradeep Kumar Gaddam**
*New England*



**Vamsi Vasireddy**
*New Jersey*



**Dilipkumar Musunuru**
*New York*



**Srinivas Gogineni**
*North*




**Sai Bollineni**
*North Central*



**Padma Bhogavalli**
*North West*



**Ram Thota**
*Northern California*



**Ravichandra Vadlamudi**
*Ohio Valley*




**Sarit Kommineni**
*Rocky Mountains*



**Venkata Ramana Meesala**
*South East*



**Kishore Yarlagadda**
*South Central*




**Ratna Prasad Gummadi**
*South West*




**Prathap Cherukuri**
*Southern California*

# TANA BOARD OF DIRECTORS - 2021-2023



**Dr. Hanumaiah Bandla**
*Chairman*



**Murali Vennam**
*Secretary*



**Lakshmi Devineni**
*Treasurer*




**Janardhan Nimmalapudi**
*Director (Non-Donor)*



**Srinivas Lavu**
*Director*



**Dr. Chowdary Jampala**
*Director*



**Dr. Nagendra Srinivas Kodali**
*Director*



**Anjaiah Chowdary Lavu**
*Ex Officio Member*
*President, EC*



**Niranjan Srungavarapu**
*Ex Officio Member*
*Executive Vice President, EC*




**Jayasekhar Talluri**
*Ex Officio Member*
*Past President*



**Sateesh Kumar Vemuri**
*Ex-Officio Member*
*Secretary, EC*



**Ashok Babu Kolla**
*Ex-Officio Member*
*Treasurer, EC*



**Venkataramana Yarlagadda**
*Ex Officio Member*
*Chairman, TANA Foundation*




**Sasikanth Vallepalli**
*Ex Officio Member*
*Secretary, TANA Foundation*



**Srikanth Polavarapu**
*Ex-Officio Member*
*Treasurer, TANA Foundation*

# TANA FOUNDATION 2021-2023



**Venkataramana Yarlagadda**
*Chairman*



**Sasikanth Vallepalli**
*Secretary*




**Srikanth Polavarapu**
*Treasurer*



**Ramakanth Koya**
*Trustee*



**Ravi Samineni**
*Trustee*



**Viswanath Nayunipati**
*Trustee*



**Suresh Puttagunta**
*Trustee*



**Srinivas Chand Gorrepati**
*Trustee*



**Kiran Gogineni**
*Trustee - Non Donor*



**Purushotham C Gude**
*Trustee - Non Donor*



**Vinay Maddineni**
*Trustee - Non Donor*



**Srinivas Oruganti**
*Trustee - Non Donor*



**Sumanth Ramsetti**
*Trustee*



**Vidyadhar Garapati**
*Trustee - Donor*



**Anjaiah Chowdary Lavu**
*Ex-Officio Member*
*President*

# TANA FOUNDATION

*Division of Telugu Association of North America (TANA)*
*A not-for profit organization, Tax ID 36-3060732*

***To Donate or pledge please visit www.tana.org/donate or www.tanafoundation.org/donation or mail this form***

---

***We make a living by what we get; we make a life by what we give.***

## TANA FOUNDATION DONATION FORM

Name (First, Last): ______________________________________________

Address: ______________________________________________

Email Address:_______________________________ Phone:______________________

I would like to sponsor the following:

- Orphanages: US$__________
- Vaaradhi US$__________
- Scholarships ($250 each): US$__________
- Eye Camp ($600)
  (Requires filling the sponsorship form on the web): US$__________
- Cancer Camp ($1500 each): US$__________
- Cleft Lip Surgeries ($250 each): US$__________
- Libraries ($500 each): US$__________
- Other (Specify) ______________________ US$__________

Frequency (Check one) : ☐ One time ☐ Monthly ☐ Yearly

Check Number: ____________________ (Payable to TANA Foundation)

Credit Card Number: ______________________________________________

Billing Address: ______________________________________________

CV Code: ________________

*Please mail the completed form to:*

**TANA Foundation**
**Treasurer**
26233 Taft Road,
Novi, MI 48374.

***For any questions or comments, please send an email to jaytalluri@gmail.com***

ఉత్తర అమెరికా తెలుగు సంఘము

TELUGU ASSOCIATION OF NORTH AMERICA




# TELEHEALTH PLATFORM

## BY BOARD CERTIFIED EXPERT DOCTORS

**CONNECTING PATIENTS WITH DOCTORS ANYWHERE IN THE WORLD**

**EVERY SUNDAY**
**9:00 AM to 11 AM EST || 7:30 PM to 9:30 PM IST**



## Services Available:

- Family Medicine
- Internal Medicine
- Cardiology
- Orthopedics
- Pediatrics
- Psychologist
- Critical Care / Neurocritical Care / Sleep Medicine



Register yourself and join the Zoom call to get advice from expert doctors from USA, UK, INDIA etc.

**Registration Link:**
**www.eglobaldoctors.com**

eGlobalDoctors
Care for better life



## ANJAIAH CHOWDARY LAVU, President

**RAJA KASUKARTHI**
Community Services Coordinator

**BHARATH MADDINENI**
Joint Treasurer

**HITESH VADLAMUDI**
International Coordinator

**VENKAT MEESALA**
SouthEast Regional Coordinator

**SASHIDHAR JASTY**
TANA Cares Chair

**NAGESH DODDAKA**
Visitor Insurance & Medical Services Chair




# న్యూజెర్సీలో తానా సన్నాహక సమావేశం విజయవంతం

ఉత్తర అమెరికాలో ప్రవాస తెలుగువారికి ఎంతో ఆసరాగా నిలిచే సంస్థలలో తానా ప్రధానమైనది. తెలుగువారి సంస్కృతి, సంప్రదాయాలను గుర్తుకు తెచ్చే ప్రవాస తెలుగువారి పండగ తానా 23వ మహాసభలకు ఏర్పాట్లు ఘనంగా జరుగుతున్నాయి.

అమెరికాలోని గార్డెన్ స్టేట్ అని పిలిచే న్యూజెర్సీ రాష్ట్రంలో 23వ తానా మహాసభల సన్నాహక ఫండ్ రైజింగ్ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. అక్కడకి వచ్చిన అశేష తెలుగువారితో ఎడిసన్‌లోని రాయల్ అల్బెర్ట్స్ పాలస్ అంతటా సందడి వాతావరణం నెలకొంది. పెద్దలు, మహిళలు, పిల్లలతో ప్రాంగణం అంత కిక్కిరిసిపోయింది. ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వాహకులు ప్రదర్శించిన తానా సేవా కార్యక్రమాల వీడియో అందరి దృష్టిని ఆకర్షించింది. తెలుగుతనం ఉట్టిపడేలా నిర్వాహకులు నిర్వహించిన ఆహ్లాదం కలిగించే సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమానికి హాజరై, గొప్ప ఔన్నత్యంతో విరాళాలు అందించిన పలువురు దాతలకు పుష్పగుచ్ఛాలతో వేదిక మీదకి స్వాగతం పలికి గౌరవ మర్యాదలతో శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా విచ్చేసిన తానా సభ్యులు ఇటీవలే శివైక్యం చెందిన సుప్రసిద్ధ చిత్ర దర్శకులు పద్మశ్రీ కాశీనాథుని విశ్వనాథ్, శ్రీమతి జయలక్ష్మిగార్లకి, సినీనటుడు నందమూరి తారకరత్నకు ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు.

విరాళాల సేకరణకు ముందుగా తానా





అధ్యక్షులు అంజయ్య చౌదరి లావు మాట్లాడుతూ తానా ప్రస్థానం, నిర్వహించిన, నిర్వహిస్తున్న వివిధ సేవాకార్యక్రమాలు, ప్రవాస తెలుగువారు కష్ట కాలంలో ఉన్నప్పుడు వారికి తానా భరోసాగా నిలిచిన పలు సందర్భాల గురించి అక్కడికి విచ్చేసిన తానా సభ్యులకు వివరించారు. 23వ తానా మహాసభల సమన్వయకర్త రవి పొట్లూరి మాట్లాడుతూ జులై 7,8,9 తేదీలలో జరగబోయే ప్రతిష్టాత్మక తానా మహాసభల యొక్క విశిష్టతను వివరిస్తూ, ఈ మహత్కార్యానికి ముందుకు వచ్చిన స్వచ్ఛంధ సేవకులకు, దాతలందరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమానికి పలు తెలుగు సంఘాల ప్రతినిధులు హాజరై 23వ తానా మహాసభలకు వారి సంఘీభావం తెలిపారు. కార్యక్రమం విజయవంతం అవడానికి సహకరించిన గాయకులకు, నృత్యకారులకు, నృత్యంతో అందరిని అలరించిన పిల్లలకు, మీడియా పాత్రికేయులకు, మిత్రులకు, వాలంటీర్లకు నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తానా మహాసభల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రవి మందలపు, కార్యదర్శి సతీష్ తుమ్మల, డైరెక్టర్ వంశీ కోట, అడ్వైజర్ మహేందర్ ముసుకు, జాయింట్ సెక్రటరీ శ్రీనివాస్ కూకట్ల, తానా ఫౌండేషన్ ట్రస్టీలు విద్యా గారపాటి, శ్రీనివాస్ ఓరుగంటి, సుమంత్ రామ్, తానా కమ్యూనిటీ సర్వీసెస్ కోఆర్డినేటర్ రాజా కసుకుర్తి, కల్చరల్ సర్వీసెస్ కోఆర్డినేటర్ శిరీష తూనుగుంట్ల, తానా ప్రాంతీయ ప్రతినిధులు వంశీ వాసిరెడ్డి, సునీల్ కోగంటి, శ్రీనివాస్ ఉయ్యూరు, దిలీప్ ముసునూరు, తానా మహాసభల కల్చరల్ ఛైర్మన్ స్వాతి అట్లూరి తదితరులు పాల్గొన్నారు. నాట్స్ కన్వెన్షన్ కోఆర్డినేటర్





శ్రీధర్ అప్పసాని, అధ్యక్షుడు బాపయ్య చౌదరి నూతి, మాజీ చైర్మన్ శ్రీనివాస్ గుత్తికొండ తదితర నాట్స్ కార్యవర్గ సభ్యులు, ఆటా బోర్డు ఆఫ్ డైరెక్టర్ విజయ్ కుందూరు, ఐటీ సర్వ్ అధ్యక్షులు వినయ్ మహాజన్, టిటిఏ డైరెక్టర్ శ్రీనివాస్ గనగోని తదితరులు అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి తెలుగు ఫైన్ ఆర్ట్స్ సొసైటీ అధ్యక్షులు మధు రాచకుళ్ల, సౌత్ జెర్సీ తెలుగు అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్ కసి మహంతి, తెలుగు అసోసియేషన్ ఆఫ్ గ్రేటర్ డెలావేర్ వాలీ అధ్యక్షులు ముజీబుర్ రెహ్మాన్ తదితరులు పాల్గొని తానా మహాసభలకు సంపూర్ణ మద్దతు తెలిపారు.


ONE OF A KIND, WORLD-CLASS
VILLA PROJECT AT THE MOST EMERGING
LOCATION, KAPULUPPADA, VISAKHAPATNAM.
JUST 7 KMS FROM IT HUB
₹3.1 cr* onwards
Possession by April 2024
62 High-end villas
Villas ranging from 4,002 sq. ft. to 7,435 sq. ft.
11 Acres, 73% Green & open spaces
Tennis, Basket ball, Shuttle courts & Cricket pitch
32,000 sq. ft. clubhouse
Play areas & Outdoor fitness station
*T&C Apply
Scan the code to download our brochure
For more details contact
+91 96903 88888
Kapuluppada, Visakhapatnam
Contact@villaasam.com
Visit www.villaasam.com
VILLAASAM
BY
AUGMENTED REALTY





# ఫిలడెల్ఫియాలో తానా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవతాః!

ఎక్కడ స్త్రీలు పూజింపబడతారో , అక్కడ దేవతలు కొలువై ఉంటారు. అందుకే స్త్రీ సర్వత్రా పూజ్యనీయురాలు, ఆమెకే అగ్రతాంబూలం

ఉత్తర అమెరికాలోని పెన్సిల్వేనియా రాష్ట్రం, వెస్ట్ చెస్టర్ నగరంలో శనివారం మార్చ్ 11వ తేదీన మిడ్ అట్లాంటిక్ తానా టీంవారు మహిళా సాధికారతకు పెద్దపీట వేసి, అవని నుంచి అంతరిక్షం వరకు అన్ని రంగాలలో పురుషులతో సరిసమానంగా రాణిస్తున్న మహిళామణులందరిలో సృజనాత్మకతను తట్టి లేపే పలు మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. 600 మందికి పైగా పెన్సిల్వేనియా, న్యూజెర్సీ పరిధిలో నివాసముంటున్న ఎందరో ప్రవాస తెలుగింటి ఆడపడుచులు, ఈ వేడుకకు హాజరై ఆటపాటలతో, నృత్య ప్రదర్శనలతో, ఫ్యాషన్ షోలతో ఉత్సాహంతో సందడి చేసారు. మగువలు, చిచ్చర పిడుగులు (పిల్లలు) ప్రదర్శించిన నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సెలవు దినాన్ని సంబరమాశ్చర్యాలతో, ఆసాంతం ఆహ్లాదపరిచేలా వేడుక కనులవిందుగా నిర్వహించారు అని అక్కడకు విచ్చేసిన మహిళలు వారి అనుభూతిని నిర్వాహకులతో పంచుకున్నారు.

ఈ సందర్భంగా, ఇంతమంది ఆదర్శ వనితలు









ఒకచోట చేరి, ఆటపాటలతో, కేరింతలతో హోరెత్తించడం తమకు ఎంతో సంతృప్తినిచ్చిందంటూ వేడుకకు విచ్చేసిన స్త్రీమూర్తులకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలియజేసారు. రస్నా బేబీ, సింహాద్రి చిత్ర కథానాయిక అంకిత ఝవేరి రాకతో వేడుక మరింత శోభాయమానంగా మారింది.

ఫిలడెల్ఫియాలో నిర్వహించిన మహిళా దినోత్సవం వేడుకలు పురస్కరించుకుని తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి లావు శుభాకాంక్షలు తెలిపారు. తానా 23వ మహాసభల సమన్వయకర్త రవి పొట్లూరి మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో సగ భాగమైన స్త్రీ సమానత్వమే మన ప్రగతికి మూలం. విద్య, వైద్య, వ్యాపార, రాజకీయ, క్రీడ, ఆర్థిక, అంతరిక్ష, టెక్నాలజీ వంటి పలు రంగాలలో మహిళలు ఎన్నో విజయాలు సాధిస్తున్నారు. రంగం ఏదైనా పురుషులతో సమానంగా ఉన్నత శిఖరాలు అందుకుంటున్నారు అని ప్రసంగిస్తూ, 'మహిళలు మీకు జోహార్లు,' అని వందనం చేసారు.

తానా కమ్యూనిటీ సర్వీసెస్ కోఆర్డినేటర్ రాజా కసుకుర్తి మాట్లాడుతూ స్త్రీల జీవన ప్రమాణాలు దేశ అభ్యున్నతికి కొలమానాలు. ఒక తల్లిగా, తోబుట్టువుగా, బిడ్డగా, భార్యగా రకరకాల అవతారాలలో మగవారి జీవితానికి ఒక అర్థం పరమార్థం తెచ్చే మహిళా మూర్తులందరికీ పాదాభివందనం అన్నారు.


ఉత్తర అమెరికా తెలుగు సంఘము
TELUGU ASSOCIATION OF NORTH AMERICA
TANA
Mid-Atlantic
WOMEN'S DA
Celebrations
23rd
TANA CONFERENCE
JULY 7TH, 8TH & 9TH, 2023
PHILADELPHIA
www.tanaconference.org
raceEquity


ఉత్తర అమెరికా తెలుగు సంఘము
TELUGU ASSOCIATION OF NORTH AMERICA
TANA






ఈ కార్యక్రమంలో తానా విమెన్ కోఆర్డినేటర్ శ్రీమతి ఉమా కటికి ప్రసంగం మహిళలందరిలోను స్ఫూర్తి నింపేలాగా సాగింది. తాను ఉమెన్స్ సర్వీసెస్ కోఆర్డినేటర్‌గా అందించిన సేవలు, గృహహింసకు లోనైనా మహిళలకు, వరకట్న వేధింపులకు గురైన మగువలకు తానూ ఆసరాగా నిలిచినిన పలు సందర్భాలు నెమరేసుకున్నారు.

వైద్యరంగంలో అత్యున్నత సేవలందిస్తు నందుకుగాను ప్రముఖ వైద్యురాలు డా. శైలజ ముసునూరు, డా. ప్రమీల మోటుపల్లి, డా. ప్రశాంతి బొబ్బా, స్వర్ణ జెవెలర్స్ శ్రీమతి అలివేలు రాచమడుగు, మిస్ ఇండియా డెలావేర్ శ్వేతా కొమ్మోజిని ఘనంగా సత్కరించారు.

**ధీర వనితలు:** మిడ్ అట్లాంటిక్ మహిళా కోఆర్డినేటర్ సరోజ పావులూరి, భవాని క్రొత్తపల్లి, లక్ష్మి ముద్దన, మనీషా మేక, రాజేశ్వరి కొడాలి, భవాని మామిడి, దీప్తి కొక, రమ్య పావులూరి, లక్ష్మి కసుకుర్తి, మైత్రి నడింపల్లి, ఇందు పొట్లూరి, రూప ముద్దన, హిమబిందు కోడూరు, స్మిత తదితరులు కార్యక్రమ విజయానికి కృషి చేసారు.

ఈ కార్యక్రమంలో తానా 23వ మహాసభల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రవి మందలపు, కార్యదర్శి సతీష్ తుమ్మల, మిడ్ అట్లాంటిక్ ప్రాంత ప్రతినిధి సునీల్ కోగంటి, తానా ఫౌండేషన్ ట్రస్టీ శ్రీనివాస్ ఓరుగంటి, తానా టీం స్క్వేర్ కోచైర్ కిరణ్ కొత్తపల్లి, రంజిత్ మామిడి, చలం పావులూరి, ఫణి కంతేటి, ప్రసాద్ క్రొత్తపల్లి, విశ్వనాథ్ కోగంటి, రామ ముద్దాన, రవి తేజ ముత్తు, కృష్ణ నందమూరి, కోటి బాబు యాగంటి, సాంబయ్య కోటపాటి, గోపి వాగ్వాల, సతీష్ మేక, సతీష్ చుండ్రు, వెంకట్ సింగు, మూర్తి నూతనపాటి, రమణ రాకోతు, హారిస్‌బర్గ్ తానా టీం, తెలుగు అసోసియేషన్ అఫ్ గ్రేటర్ డెలావేర్ వాలీ అధ్యక్షులు ముజీబుర్ రెహ్మాన్ తదితరులు పాల్గొన్నారు.

పసందైన విందు స్పాన్సర్ చేసినందుకుగాను డెక్కన్ స్పైస్‌వారికీ, రుచికరమైన చిక్కని కాఫీ స్పాన్సర్ చేసినందుకుగాను భూమి కాఫీ ప్రొప్రైటర్ పాపారావు ఉండవల్లిగారికి, స్వర్ణ జెవెల్స్‌వారికీ, లక్ష్మి మోపర్తి గారికి, వ్యాఖ్యాతగా వ్యవహరించిన శ్రీ లక్ష్మి కులకర్ణి గారికి, మాన్విత యాగంటి, వ్యోం క్రొత్తపల్లికు, కార్యక్రమం జయప్రదం చేసిన నారీమణులకు, వాలంటీర్లకు ఫిలడెల్ఫియా తానా టీం ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకున్నారు.



* డా. పంతులు సుధారాణి

# మల్లాదివారి గిరిజాకల్యాణం యక్షగానం

రహస్యం 1967లో విడుదలైన జానపద చిత్రం. పూర్తిస్థాయి రంగులలో చిత్రించబడిన తొలిచిత్రం. చిత్రదర్శకుడు వేదాంతం రాఘవయ్య. లలితా శివజ్యోతి బేనర్ పై ఎ.శంకర్ రెడ్డి నిర్మించిన చిత్రం. సినిమాలో రహస్యం ముందుగానే బహిరంగ రహస్యంగా తెలిసిపోవడం వలన ప్రముఖ నటులెంత మంది ఉన్నా ఆ సినిమా ప్రజాదరణ పొందలేదు. సినిమా ఆర్థికంగా విజయవంతం కాకపోయినా సినిమాలో వినిపించిన సంగీత సాహిత్యాల పరిమళం మాత్రం ఇంకా గుబాళిస్తూనే ఉంది. సందర్భానుగుణంగా, కథోచితంగా బోలెడు పాటలు, పద్యాలు ఈ సినిమాలో వీనులవిందు కలిగిస్తాయి. వీటిలో మణిపూస *గిరిజాకల్యాణం* నృత్యనాటకం.

*రహస్యం* సినిమా డీవీడీలు సీడీలు రూపంగా వచ్చినప్పుడు కేవలం ఈ గిరిజాకల్యాణం ఎలా చిత్రించబడిందో చూద్దామనే కోరికతో ఎందరో కొనుక్కున్నారు. కానీ ఆ చిత్రంలో అన్ని పాటలు ఉన్నా గిరిజాకల్యాణం మాత్రం మనకు కనిపించదు. తీవ్రమైన నిరుత్సాహం మనసును ముప్పిరిగొని ఆశాభంగం కలిగిన వారెంతమందో.

*రహస్యం* సినిమాలో కూచిపూడి భాగవతుల యక్షగాన నృత్యరూపకంగాఈ గిరిజాకల్యాణం కనిపిస్తుంది. ఘంటసాల, మాధవపెద్ది, మల్లిక్, రాఘవులు, సుశీల, పి. లీల, వైదేహి, సరోజిని, పద్మ, కోమలి గానం చేసారు. సినిమా టైటిల్స్‌లో నృత్య దర్శకులుగా వెంపటి సత్యం. హీరాలాల్ మరియు భరతకళా ప్రపూర్ణ వేదాంతం రాఘవయ్యగార్ల పేర్లున్నాయి. మరి ఈ పాటకు నృత్య దర్శకుడు బహుశ వేదాంతం రాఘవయ్యగారే కావచ్చును.

మల్లాది రామకృష్ణశాస్త్రిగారు ఈ గీత రచయిత. ఘంటసాలగారు సంగీత రచయిత.

మల్లాది రామకృష్ణశాస్త్రిగారు గొప్పకవి. అంతేకాక గొప్ప కథారచయిత. ఉషాకల్యాణం అనే సినిమా కోసం ఈ గిరిజాకల్యాణ ఘట్టాన్ని గేయంగా రాసారు మల్లాది. కానీ ఆ చిత్ర నిర్మాణం ఆగిపోయింది. తరువాత జ్యోతి మాసపత్రికలో ప్రచురించబడిన ఆయన రచన కేళీగోపాలమ్ నవలలో ఈ గేయం ప్రచురించబడి తెలుగువారిని ఆకర్షించింది. ఈ గిరిజాకల్యాణం నాట్యరూపకంలో కొద్దిమార్పులు చేసి *రహస్యం* సినిమాకి వినియోగించారు దర్శక నిర్మాతలు.

ఈ పాట సినిమాలో రికార్డు కావడానికి ముందే ఘంటసాలగారు స్వరపరిచి ఆలపించడం ఓ గొప్ప విశేషం. కంచి పరమాచార్యులవారి జయంతి ఉత్సవాలు హైదరాబాదులో జరిగాయి. ఆయన ప్రీతి కోసం ఉత్సవనిర్వాహకుల ఆహ్వానం మేరకు ఘంటసాలగారు తన బృందంతో ఈ గిరిజా కల్యాణాన్ని ఆలపించారు. ఇందులో ఫిమేల్ వాయిస్

మనకు వినిపించదు. అది కూడా ఘంటసాలగారే ఆలపించారు. ఈ ప్రైవేటుగీతంలో పాటలో ఘంటసాలతో మనకు వినిపించే ఒక స్వరం తిరుపతి రాఘవులుగారిది కాగా, మరొక స్వరం పత్రాయని సంగీతరావుగారిది. సంగీతరావుగారు రాగాలాపనతోను, హార్మోనియం పైన, ఉలిమిరి లలిత్‌ప్రసాద్ (పెద్దప్రసాద్) తబలాతో సహకరించారు. ఈ ప్రైవేట్ రికార్డింగ్‌లో సినిమాలో మనం వినని చరణాలు కూడా వినవచ్చు. అంతేకాక సంభాషణల మధ్య అనుసంధానంగా ఉండే వాక్యాలు కూడా ఈ పాటలో వినిపిస్తాయి. ఆలిండియా రేడియో హైదరాబాద్‌వారు ఈ కార్యక్రమాన్ని రికార్డు చేసారు. ఈ ఆడియో రికార్డు ప్రస్తుతం అందుబాటులోనే ఉంది. ప్రస్తుతం ఈ గిరిజాకల్యాణం *రహస్యం* సినిమా పూర్తి నిడివి సీడీలలోను, కాసెట్లలోను మనకు కనిపించక పోయినా యూట్యూబులో ఈ పాట మాత్రం వీడియో రూపంలో అందుబాటులో ఉంది.

తెలుగుభాషలోను, భావంలోను ఎన్నో కొత్త పోకడలు రుచి చూపించిన మల్లాదివారి కలంలో ఈ గిరిజాకల్యాణ ఘట్టం మనను ఎంతగానో అలరిస్తుంది. ఈ పాట తెలుగు హృదయాలలో సందడి చేయడానికి ముఖ్యమైన విశేషం మల్లాదివారి సాహిత్యపు బంగారానికి ఘంటసాలగారు అద్దిన స్వరపరిమళం.

అచ్చ తెలుగు మాటలతో తెలుగువాళ్ల జీవితాల లోని ఎన్నెన్నో ఘట్టాలను రమణీయమైన భావాలతో రసభరితమైన పదప్రయోగంతో ఆవిష్కరించారు మల్లాది రామకృష్ణశాస్త్రిగారు. వారి సమయోచిత పదప్రయోగం గురించి, ఎన్ని వందలసార్లు చెప్పుకున్నా తనివి తీరేది కాదు. అది కథ అయినా, సినిమా పాట అయినా మాటలకుండే ధ్వని, ప్రయోగంలో మనసులో కలిగించే సద్యస్ఫూర్తిని గ్రహించిన మహా మాటల మాంత్రికుడు మల్లాది.

ఆ పాటలలో కనిపించే ప్రయోగశీలత్వాన్ని వాక్కు, మనసు, జీవన సంస్కారాల త్రివేణీ సంగమంగా అభివర్ణించారు విమర్శకులు ఇంద్రగంటి శ్రీకాంతశర్మగారు.

పాట నిర్మించే తీరులో దక్షిణాంధ్ర వాగ్గేయ కారుల సంస్కారం, ఆ యుగానికి చెందిన తెలుగు మాటల గమ్మత్తులు, జానపద, శృంగార పదాలలో ఉండే చమత్కారం కనిపిస్తాయని, సమకాలిన తెలుగు సినిమా కవులలో మల్లాది హృదయ సంస్కారం దక్షిణాంధ్రయుగానిదైతే భాష, భావ సంస్కారాలు అత్యాధునికమైనవి అన్నారు ఆయన.

కూచిపూడి నృత్య ప్రబంధంగా, యక్షగాన ప్రక్రియలో తీర్చిదిద్దిన ఈ గేయంలో మల్లాదిగారు ప్రయోగించిన తెలుగు మాటలు ఎంత గొప్పగా సమయోచితంగా హంగు చేస్తాయో ఓసారి చూద్దాం.

తారకాసుర సంహారం కోసం తపోనిష్ఠలో ఉంటాడు శివుడు. పరమశివుని భర్తగా పొందడానికి హిమవంతుని కుమార్తెగా జన్మించిన గిరిజ (పార్వతీదేవి) తపోనిష్ఠలో ఉన్న ఈశ్వరుని కనుగొని అతనిని తన సేవలతో ఆరాధిస్తుంది. శివుడి తపస్సును భంగం చేయడానికి ఇంద్రుడు మన్మధుడిని పంపుతాడు. మన్మధుడు పంచ బాణుడు. ప్రణయానికి అధిదేవత. పార్వతీదేవికి సహాయం చేస్తానంటూ ఆమె వారించినా వినకుండా ఈశ్వరుడిపై పూలబాణాలు వేసి అతని మూడో కంటి చూపుతో భస్మం అవుతాడు. శివుడి అనుగ్రహంతో తిరిగి ప్రాణం పోసుకున్నా రూపం లేకుండా భార్య రతీదేవికి మాత్రం కనిపించే విధంగా వరం పొందుతాడు. శివపార్వతులు కల్యాణంతో ఐక్యమవుతారు. ఇది ఈ కథాత్మక గేయానికి వస్తువు.

కూచిపూడి నాట్యం అత్యంత ప్రాచీనమైన నృత్యగాన సమాహార కళ. కాలక్రమంలో యక్షగాన ప్రక్రియ లక్షణాలను కూడా సంతరించుకుంది. దశరూపకాలలో చెప్పబడిన వీధి నాటక ప్రక్రియ లక్షణాలు కూచిపూడి నాట్యప్రయోగంలో కనిపిస్తాయి. సంవాదాత్మకమైన సంగీత ప్రధానమైన నృత్య ఫణితిని సంతరించుకున్న పరిపూర్ణ రూపమైన నృత్యనాటకంగా ఈ గిరిజాకల్యాణం రూపొందించబడింది. సంప్రదాయ కూచిపూడి నృత్యాలలో

కనిపించే అంశాలన్నీ మల్లాదివారు రచించిన ఈ గిరిజాకల్యాణం నాటకంలో కనిపిస్తాయి.

కూచిపూడి నృత్యనాటకాలలో మొదట పరాకు చెప్పడం అంటే ఇష్టదేవతా ప్రార్థన చేస్తూ (సాధారణంగా సరస్వతీదేవి స్తుతిగా ఉంటుంది) నాటకాన్ని ప్రారంభించడం ఉంటుంది. సూత్రధారి నాటకాన్ని ప్రారంభంలో ఇష్టదేవతా స్తుతి చేయడం ఆ తరువాత నాటకం చూడడానికి వచ్చిన రసికులను ప్రశంసించడం, తరువాత కథాంశాన్ని ప్రస్తావించడం, ఆ వెంటనే కథలో పాత్ర ప్రవేశం ఉంటుంది. నృత్య రూపకాలలో ప్రారంభంలో పరాకు చెప్తూ సూత్రధారుడు ప్రవేశిస్తాడు. దేవతా స్తుతి ప్రార్థనతో ఈ ప్రదర్శన ప్రారంభమవుతుంది.

*అంబా పరాకు దేవీ పరాకు*
*మమ్మేలు మా శారదంబా పరాకు*

అంటూ కళలకి అధిదేవత అయిన సరస్వతీ దేవిని స్తుతిస్తారు.

తరువాత ప్రతి కార్యక్రమానికి ముందుగా అవిఘ్నమస్తు అనిపించుకోవడం కోసం గణపతి ప్రార్థన.

*ఉమా మహేశ్వర ప్రసాద లభ్య పూర్ణ*
*జీవనా గజాననా బహుపరాక్ బహుపరాక్*

ఆ తరువాత గజాననుడి తమ్ముడు షడాననుడు (ఆరు ముఖాలున్నవాడు) కుమారస్వామిని ప్రార్థిస్తారు.

*చండభుజాదండ దోర్ధూయమాన*
*వైరిగణా షడాననా*

ఈ దైవ ప్రార్థనతో పాటు కూచిపూడివారి గ్రామం చుట్టుపక్కల ఉండే దైవస్తుతి.

విజయవాడ నుంచి 60 కిలోమీటర్ల దూరంలో ఉంది కూచిపూడి గ్రామం. కూచిపూడి గ్రామం పేరు ఒకప్పుడు కుశీలపురం అని, కుశీలపురం కుచేలపురం అయి కూచెన్నపూడి కూచిపూడిగా మారిందని చరిత్రకారులు చెప్తారు. ఈ స్తుతిలో మనకు కూచిపూడి గ్రామానికి చుట్టుపక్కల ఉన్న ప్రసిద్ధ దేవాలయాలలోని మూర్తుల స్తుతి కనిపిస్తుంది.

మంగళాద్రి నారసింహ (మంగళగిరిలోని నరసింహస్వామి), బంగరుతల్లి కనకదుర్గ (విజయవాడ కనకదుర్గ), కృష్ణాతీర కూచెన్నపూడి నిలయా గోపాలదేవ (కృష్ణానదీతీరలోని కూచిపూడి గ్రామంలోని గోపాలస్వామి) అంటూ దైవస్తుతి చేస్తారు.

దైవస్తుతి అనంతరం కథ ప్రస్తావన 'అవధరించరయ్యా విద్యల నాదరించరయ్యా,' అంటూ కథలోకి ప్రేక్షకులను ఆహ్వానిస్తారు.

'లలితకళల విలువ తెలియు సరసులు పదింబదిగ పరవశమయ్యే,' అంటూ నాటకాన్ని వీక్షించడానికి వచ్చిన ప్రేక్షకుల కళాప్రియత్వాన్ని మెచ్చుకుంటూ తమ కళలోని సారస్యాన్ని అనుభవించి పరవశించ మంటారు. పదింబదిగ (పదియున్+పది+కాన్) అంటే చక్కగా, పూర్తిగా అనే చక్కని అర్థాన్నిచ్చే పదం ఇక్కడ కనిపిస్తుంది.

'ఈశుని మ్రోల హిమగిరి బాల- కన్నెతనము ధన్యమయిన గాథ.' ఈకథా వస్తువుగా పరిచయం చేస్తారు. కన్నెగా ఈశ్వరుని చేరిన హిమవంతుడి కూతురు ఏ విధంగా ధన్యచరిత అయిందో తాము చెప్పబోతున్నామని, అవధరించ(విన)మంటారు.

*కణకణలాడే తామసాన కాముని రూపము*
*బాపీ, అలకాముని రూపము బాపీ ఆ కోపీ-*
*కాకలు తీరి కనుతెరిచి తను తెలిసీ తన లలనను*
*పరిణయమైన ప్రబంధము*

నిప్పుల ఎర్రదనాన్ని చూపే పదం కణకణ. అటువంటి ఎర్రని కోపంతో ఉన్న ఆ కోపి అయిన శివుడు ఆ కాముని రూపాన్ని అంటే మన్మధుడి శరీరాన్ని కనపడకుండా మసి చేసాడు. కానీ ఆగ్రహం చల్లారి కాకలు (వేడి/తాపం) తీరగానే కనులు తెరిచాడు. తను తెలిసి అంటే తన బాహ్యస్థితిని తెలుసుకున్నాడు. తనను తెలుసుకున్నాడు. 'తన లలనను పరిణయమైన,' అనే పదం ఎంతో చమత్కారంగా అనిపిస్తుంది. తన లలన అనడంలో- ఈశ్వరుడు పార్వతి ఆదిదంపతులు కదా. వారు ఎప్పుడో ఒకరికి ఒకరు చెందినవారు. ఇప్పుడు ఈ సందర్భంలో మళ్లీ పెళ్లి చేసుకొని జంటగా మారారు. అందుకే తన





లలనను పరిణయమాడిన కథను వినండి అంటాడు సూత్రధారుడు.

ఇక్కడితో తెరమీద సూత్రధారుడి కథావస్తువు పరిచయం- నాంది ప్రస్తావన అయింది.

ఇక పాత్రప్రవేశం.

తెర పక్కకు తొలగుతుంది. పార్వతీదేవి చెలికత్తెలతో ప్రవేశిస్తుంది.

రావో రావో లోల లోల లోలం బాలక రావో....
లోకోన్నత మహోన్నతుని తనయ మేనాకుమారి
రాజస లోచన రాజాననా...

ఇక్కడ పార్వతీదేవి పాత్రను పరిచయం చేసే వాక్యాలు ఇవి. రావో రావో అంటూ పార్వతీదేవిని పిలుస్తారు చెలులు.

లోల లోల రోలంబాలక రావో... రావో అంటే రోలంబము అంటే తుమ్మెద కనుక లోల లోల అంటే అలా అలా కదులుతూ ఉన్న తుమ్మెదరెక్కల వంటి అలకలు కలిగినదానా, అంటూ పార్వతీదేవి ముఖ సౌందర్యాన్ని ప్రశంసిస్తారు. లోకోన్నత మహోన్నతుని తనయా మేనాకుమారి అంటూ లోకోన్నతుడైన అంటే లోకాలన్నిటిలోనూ ఉన్నతమైనవాడు -పర్వతరాజు హిమవంతుడు, అతని భార్య మేనకాదేవి, వారి తనయ (పుత్రిక) పార్వతీదేవి. రాజసలోచన-రాజసము అంటే రజోగుణమైన కోరిక కలిగిన చూపులు కలిగినది, ఈశ్వరుడిని పతిగా పొందే కోరికతో ఉన్న పార్వతిని, రాజానన అంటే ఇక్కడ (రాజు అంటే చంద్రుడు) చంద్రుడివంటి అందమైన ముఖం కలిగినది అయిన పార్వతిని వర్ణించే సార్థక పదప్రయోగాలు ఇవి.

పార్వతీదేవి ఈశ్వరుడి వద్దకే వెళుతోందని తెలిసినా వారు ఆమెని ఎక్కడకు అని ప్రశ్నిస్తారు. తద్వారా మనకు కథా గమనం తెలుస్తుంది.

"చెలువారు మోమున లేలేత నగవులా
కలహంస గమనాన కలికీ ఎక్కడికే?!

"అందమైన మోములో లేలేత నవ్వులు చిందిస్తూ హంసవలె వయ్యారంగా నడుస్తూ ఓ కలికీ (అందమైన అమ్మాయి) ఎక్కడికే నీ ప్రయాణం" అని ప్రశ్నిస్తారు.

మానస సరసినీ మణిపద్మ దళముల రాణించు
అల రాజ హంస సన్నిధికే

మానస సరోవరం దగ్గర మణిలా ప్రకాశించే పద్మదళాలమధ్య కూర్చుని రాజహంస( యోగి కి మరో పదం)లాగ ఉంటే అతని వద్దకు వెళ్తున్నానని సమాధానం చెప్తుంది పార్వతి.

ఇక్కడ మానససరోవరం దగ్గర ఈశ్వరుడు ఉండడం అనేది అందరికీ తెలిసిన విషయమే. కాని తపోనిష్టలో ఉన్న ఈశ్వరుడి గురించి, మనసనేది సరోవరమైతే అందులో మణిపద్మ దళాలపైన రాజహంసలా ప్రకాశించే ఒక యోగి పరమేశ్వరుడు అనే ఒక లోతైన వేదాంతవిషయాన్ని గూఢంగా పలికించారు మల్లాది. పైగా ముందు చెలుల మాటలో కలహంస అనే పదం అందమైన స్త్రీ పార్వతీదేవికి వేస్తే ఈశ్వరుడి వర్ణనలో రాజహంస అనే పదం సరిగ్గా తూగుతో నిలిచింది కూడా.

అదే సార్థక పద ప్రయోగం అంటే.

వావిలి పూవుల మాలలు గైసేసి
వయ్యారి నడలా బాలా ఎక్కడికే

అంటూ వావిలి పూలదండలు పట్టుకుని వయ్యారపు నడకలతో ఎక్కడికెళ్తున్నావని ప్రశ్నిస్తారు.

కన్నారా నన్నేల కైలాస నిలయాన
కొలువైన అలదేవ దేవు సన్నిధికే

అంటూ పార్వతి కైలాసంలో కొలువై ఉన్న దేవ దేవుడి సన్నిధికి వెళ్తున్నానని, త్వరలోనే అతను తన ప్రేమనిండిన కనులతో చూసి తనను ఏలుకోబో తున్నాడని చెప్తుంది.

ఈ సంభాషణ పూర్తవుతూనే మన్మధుడి పాత్ర ప్రవేశిస్తుంది.

'తగదిది తగదిది తగదిది -ధరణీ ధర వర సుకుమారీ తగదిదీ,' అంటూ మన్మధుడు పార్వతీ దేవి ఈశ్వరుని కటాక్షపు వీక్షణాల కోసం పడిగాపులు పడనక్కరలేదని, తను సహాయం చేస్తానంటాడు.

"అండగా మదనుడుండగా
మన విరిశరముల పదనుండగా
నిను బోలిన కులపావని తానై
వరునరయగ బోవలెనా ...ఆ.....ఆ... ఆ...

ఇక్కడ మన్మధుడి ఔద్ధత్యానికి, అహంకారానికి తగిన మాటలు ఎన్ని వేసారో మల్లాది చూడండి. బిందు డకారం (ండ) ప్రయోగంతో అర్థభేదం కలిగిన పదాలను చమత్కారంగా వాడారు.



ధరణీధరవర సుకుమారీ- ధరణీధరము అంటే పర్వతం. గొప్ప పర్వత రాజకుమారి, సుకుమారి అయిన పార్వతి వంటి ఉత్తమ కులజాత తనకితానే వరుడిని వెతుక్కుంటూ వెళ్లడం తగదు అంటాడు మన్మధుడు.

పైగా తనంతటివాడు, గొప్ప ఆయుధాలు కలిగిన వాడు ఆమెకు అండగా ఉండగా, అంటూ తన ఆయుధాల పదనును వాటి గొప్పదనాన్ని చెప్తాడు. విరిశరములు మన్మధుని పూలబాణాలు. అవి ఎంత పదునైనవో అతనికి తెలుసు. పూలబాణాలు కదా అని తేలిగ్గా తీసేయవద్దనే హెచ్చరిక ఇక్కడ కనిపిస్తుంది.

కోరినవాడెవడైనా ఎంతటి ఘనుడైనా
కోలనేయనా సరసను కూలనేయనా
కనుగొనల ననమొనల గాసి చేసి -
నీ దాసు చేయనా

అంటూ తన శక్తిని చాటుకుంటాడు. పార్వతి ఎవరిని కోరుకుంటోందో అతను, 'ఎంతటి ఘను డైనా' సరే తన, 'కోలనేయనా,' అంటే తన బాణాన్ని వేసి, 'సరసను కూలనేయనా,' అంటే పార్వతి చెంతకు తీసుకువచ్చి పడేస్తాను అంటాడు. 'కనుగొనల నన మొనల,' అన్న పదంలో మన్మధుని ఆయుధాలైన పూలమొగ్గలతో 'గాసిచేసి' అంటే నాశనంచేసి 'నీ దాసు'డిని చేస్తాను- అంటూ ప్రగల్భాలు పలుకు తాడు.

మన్మధుడి వాచాలత్వాన్ని చూసి పార్వతీదేవి సహించలేకపోతుంది. తన దైవాన్ని పాదాల చెంతకు తెచ్చి పడేయగలనంటూ అహంకారంతో అతను అంటున్న మాటలను ఖండిస్తుంది. అందుకే-

*ఈశుని దాసుని చేతువా- అపసద!!*
*అపచారము కాదా!!*
*కోలల కూలెడు అలసుడు కాడూ-*
*ఆదిదేవుడే అతడూ!!*

తాను ఆరాధిస్తున్న ఈశ్వరుడిని దాసుడిని చేస్తా ననడం చాలా తప్పు అని మందలిస్తుంది. 'అపసద' అంటే నీచుడా అని అర్థం. 'అలసుడు' అంటే మంద మైన బుద్ధిగలవాడు అని అర్థం. 'కోలలు' అంటే

మామూలు బాణాలు వేస్తే ఓడిపోయి కూలిపోయే సామాన్యుడు కాడని తను కోరుకున్నవాడు, ఆ ఈశ్వరుడు ఆది దేవుడని వివరిస్తుంది పార్వతీదేవి, మన్మధుడికి.

తను చేసే సేవలతో ఏనాటికైనా ప్రసన్నుడై తనను అనుగ్రహిస్తాడని, మన్మధుడు చేస్తానని చెప్పిన సాయం తనకు అవసరం లేదంటుంది.

ఈలోపున చెలికత్తెలు కూడా మన్మధుడు చెప్పిన మాటలలోని అసంబద్ధతను చెప్తారు.

*కానిపనీ మదనా!! అది నీ చేతకానిపనీ మదనా!!*
*అహంకరింతువ - హరుని జయింతువ !!*
*అది నీ చేతకాని పని మదనా...కానీ పనీ మదనా*

ఇక్కడ కాని పనీ అంటే అది చేయకూడని పని అని, నీ చేతకానిపనీ అంటే నీవు చేయగలిగిన పని కాదు అని కొద్దిగా వర్ణభేదంతో పద ప్రయోగం చేసి గొప్ప అర్థభేదాన్ని చూపించారు మల్లాదిగారు.

అహంకారంతో హరుడిని జయించడం అనేది తగని పని అని, పైగా ఆ పనికి పూనుకోవడం నీ వల్ల కాదనీ చెలికత్తెలు, మన్మధుడిని హెచ్చరిస్తారు.

ఆ హెచ్చరిక విన్న మన్మధుడు ఇక్కడ హుం అంటూ హూంకరిస్తాడు వారు తన శక్తిని సందేహిస్తున్నందుకు.

'చిలుక తత్తడి రౌత,' అంటూ మన్మధుడిని సంబోధిస్తూ చెలికత్తెలు మళ్లీ ఇలా అంటారు.

*చిలుక తత్తడి రౌతా ఎందుకీ హూంకరింతా*
*వినకపోతివా ఇంతటితో-*
*నీ విరిశరముల పని సరి -సింగిణి పని సరి*
*తేజీపని సరి - చిగురుకు నీ పని సరి మదనా*
*కానిపనీ మదనా...*

మన్మధుడు ప్రణయదేవత. అతను చిలుక వాహనం పై సవారీచేసే రౌతు. తాము అతని మంచి కోరి చెప్పిన మాటలు వినకపోతే ఏమవుతుందో హెచ్చరిస్తున్నారు. తమ మాటలు వినకపోతే పదునైన విరిశరములు అంటూ బీరాలు పలుకుతున్న నీ బాణాల పని ఇక ఆఖరు. చిగురుటాకుల విల్లు- సింగిణి కూడా ఇక నాశనం అవుతుంది. తేజీ పని సరి అన్న వాక్యంలో తేజీ అంటే గుఱ్ఱానికి పర్యాయ



పదంగా చూపిస్తోంది నిఘంటువు. ఇక్కడ చిలుకను గుఱ్ఱానికి బదులు తన వాహనంలో పూన్చాడు కాబట్టి చిలుక పని సరి అని. చిగురుకు అంటే కడపటికి చివరికి అనే అర్థంలో మొత్తానికే నీ పని సరి అని ఈశ్వరుడితో పెట్టుకుంటే ఏమవుతుందో చెప్పి నయానా భయానా చెప్పజూస్తారు చెలికత్తెలు.

కానీ అహంకారంతో కళ్లు నెత్తికెక్కి తన పరాక్రమం పైన అచంచలమైన నమ్మకం పెట్టుకున్న వాళ్లు మంచి మాటలు చెప్తే వింటారా.

*సామగ సాగమ సాధారా - శారద నీరద సాకారా!!*
*ధీనా ధీనా ధీసారా*

అంటూ పార్వతీ దేవి ఈశ్వరుని సన్నిధికి చేరింది.

సామగ అంటే సామగానమునకు, సాగమ అంటే ఆగమములు అంటే వేదాలకు ఆధారమైన వాడవు, శారద నీరద అంటే శరత్కాలంలో చంద్రుడి పక్కన ప్రకాశించే తెల్లని మేఘం వంటి రూపం కలిగిన వాడవు, దీనులకు ఆధారమైనవాడవు, ధీసార అంటే బుద్ధిబలం కలిగినవాడవు- అంటూ పార్వతీ దేవి ఈశ్వరుడిని ప్రశంసిస్తూ ప్రార్థించింది.

*ఇవె కైమోడ్పులు - ఇవె సరిజోతలు*
*వినతులివే అరవిందోజ్వలా -*
*ఇదె వకుళాంజలి మహనీయా*
*ఇదె హృదయాంజలి - ఈశా మహేశా*

అంటూ ఈశ్వరుడిని పరిపరివిధాల ప్రశంసిస్తూ పూలతో పూజలు చేసి వాటితోపాటు తన హృదయాన్ని

కూడా అంజలి చేసి సమర్పించుకుంది. అదే సమయానికి ఈశ్వరుని హృదయంలో ప్రణయాస్త్రం వేసి పార్వతికి సహాయం చేసి తన శక్తిని నిరూపించుకోవాలి అనుకున్న మన్మథుడు పూలబాణాలను సంధించాడు. అవి వెళ్లి ఈశుని మదిలో గుచ్చుకున్నాయి. తపోభంగమయింది. తన తపస్సుకి భంగం కలిగిన కారణం ఏదో తెలుసుకున్నాడు. కోపించాడు. వెంటనే తన మూడో కన్ను తెరిచాడు. మన్మథుడు ఆ కోపాగ్నికీలలలో కాలి, మాడి మసైపోయాడు.

మన్మథుడి కోసం వచ్చిన అతని భార్య రతీదేవి విషయం తెలుసుకుంది. తన ప్రాణవిభుడిని రక్షించమని ఈశుని వేడుకుంది. ఇక్కడ కూడా మల్లాది వారిది బహు చమత్కారం అనిపిస్తుంది.

మన్మథుడు ఈశ్వరుడిని తన బాణాలతో కొట్టి అతనిలో శృంగారభావాలను రేపి విగ్ర వీగుదామనుకున్నాడు. అందుకే బాణాలు వేసాడు.

కానీ రతీదేవి ఈశ్వరుడితో ఏమంటోందో చూడండి.

*విరులన్ నిను పూజచేయగా -*
*విధిగా నిన్నొక గేస్తు సేయగా*
*దొరకొన్న రసావతారు చిచ్చురకంటన్*
*పరిమార్తువా ప్రభూ*

నిన్ను (ఈశ్వరుడిని) ఒక ఇంటివాడిగా (గేస్తు గృహస్థుకి వికృతి) చేయడం కోసం పూనుకున్న (దొరకొన్న) మన్మథుడిని (రసావతారు) చిచ్చురకంటను అంటే మండుతూ ఉండే మూడవకంటితో చూసి నాశనం చేస్తావా ప్రభూ?! అంటూ రతీదేవి ఈశ్వరుడిని ప్రశ్నిస్తుంది.మన్మథుడు పూలతో నీకు పూజచేసి గృహస్థుగా మార్చుదామనుకున్నాడు. ఆయన ఇదంతా చేసింది నీకోసమే కదా. ఉపకారికి అపకారం చేస్తావా అంటూ తన భర్త పనిని సమర్థిస్తుంది.

*కరుణన్ గిరిరాజ కన్యకన్ సతిగా*
*తాము పరిగ్రహింపగా*
*మరుడే పునరూపున వర్ధిలుగా*
*రతి మాంగల్యము రక్ష సేయరా ప్రభూ-*
*పతిభిక్ష ప్రభూ!!*

'గిరిరాజకన్య' అంటే పార్వతీదేవి (పర్వతరాజు కూతురు)ని నీవు భార్యగా స్వీకరిస్తావు. మరి మరుడి (మన్మథుని) సంగతి ఏమిటి? నా మాంగల్యం ఏం కావాలి? అని ప్రశ్నించి తమని

రక్షించమని, పతిభిక్ష పెట్టమనీ అర్థిస్తుంది.

పార్వతీదేవి చల్లని తల్లి. లోకాలనేలే మాత. అందుకే మన్మథుడు శివుని కంటిమంటలో కాలి బూడిదయ్యే వేళ 'అంబా! అంబా! (అమ్మా, అమ్మా)' అంటూ పిలిచిన పిలుపును, అందులోని ఆర్తిని గుర్తించింది. ఇక భరించలేకపోయింది.

ఈశ్వరుడికి తన తరపు నుంచి ఓ మాట చెప్పి రతీదేవి కోరికను మన్నించమంటుంది.

తనను మన్మథుడు అంబ అంటే అమ్మ అని పిలిచాడు విన్నావా అని ఈశ్వరుడిని అడుగుతుంది.

*అంబాయని అసమశరుడు నను పిలిచెను వినవో*
*జనకుడవై ఆదరణగ తనయునిగా జేకొనవో*

అంబాయని నను పిలిచెను వినవో... తనను మన్మథుడు అమ్మ అని పిలిస్తే మరి తన భర్త అయిన ఈశ్వరుడు అతనికి తండ్రే అవుతాడు కదా. అందుకని జనకుడిగా (తండ్రిగా) భావించి అతనిని కుమారుడుగా చేసుకొని ప్రాణం పోయుమని పార్వతీదేవి బతిమాలుతుంది.

ఇక్కడ 'అసమ శరుడు' అంటే మన్మథుడు. (మన్మథుడి పుష్పబాణాలు ఐదు. సమసంఖ్య కాని



సంఖ్య కదా 'ఐదు'. కనుక అసమమైన సంఖ్యగల బాణాలు కలిగినవాడు మన్మథుడు అని వ్యుత్పత్తి.)

*మనమే నీ మననమై తనువే నీ ధ్యానమై*
*నీ భావన లీనమైన గిరిబాలనేకొనవో*
*శరణంభవ శరణంభవ శరణంభవ స్వామిన్!!*
*పరిపాలయ పరిపాలయ పరిపాలయమాం*
*స్వామిన్!!*

అంటూ పార్వతీదేవి తన మనసును, తనువును ఈశ్వరుని భావనలో లీనం చేసి ఉన్నానని, గిరి పుత్రి అయిన తనను చేపట్టి ఏలుకోమని కోరుతుంది. ప్రభువుగా తనను పరిపాలించమంటుంది. ఆమె కోరికను మన్నిస్తాడు పరమేశ్వరుడు. మన్మథుడు పునర్జీవం పొందుతాడు.

ఇంకేముంది. తపోభంగం ఎలాగూ అయింది కనుక ఈశ్వరుడు పెళ్లికి ఒప్పుకుంటాడన్నమాట.

ముందు బెట్టుచేసి సేవలు చేయించుకుని, మన్మథుని బాణాలు తాకాయన్న వంకతో తపోభంగం చేసుకుని అప్పుడు పెళ్లికి ఒప్పుకున్నాడు ఈశ్వరుడు. విరులచేత పూజచేసి, వరుడిని మెప్పించి అతని కరముతో తన కరమును చేపట్టేలాగ చేసుకున్నది పార్వతి.

ఆ మాటలను ఎంత చక్కని తెలుగు మాటల్లో చెప్పారో మల్లాది.

*బిడియపడి భీష్మించి పెళ్లికొడుకైనట్టి*
*జగమేలు తండ్రికి జయమంగళం*
*విరులచే వరునిచే కరము చేకొనజేయు*
*జగమేలు తల్లికి జయమంగళం*

అంటూ జగన్మాతా, జగత్పితల కల్యాణం లోక కల్యాణంగా భావిస్తూ ఈ నృత్యనాటకానికి మంగళం పాడతారు భాగవతులు సంప్రదాయబద్ధంగా. ఇక్కడ సూత్రధారుడు మళ్లీ తెరపైకి వచ్చి-

*కూచెన్నపూడి భాగవతుల సేవలందు దేవదేవా*
*శ్రీ వేణుగోపాలా... త్రైలోక్యమందారా*
*శుభమంగళం*

అంటూ కూచిపూడిలోని గోపాలదేవునికి జయ మంగళ వచనాలు పలికి నాటకాన్ని పరిసమాప్తి చేస్తారు.

కూచిపూడి సంప్రదాయబద్ధమైన నృత్యరూపకానికి తగినట్టుగా వివిధ ఘట్టాలకు తగిన రాగాలను సమకూరుస్తూ రాగమాలిక పద్ధతిలో స్వరపరిచి, తనకు ఎంతో సహజసిద్ధమైన భావయుక్తమైన గానంతో మల్లాదివారి సాహిత్యాన్ని పరిపుష్టం చేసారు ఘంటసాల.

అందుకే ఇన్నేళ్లయినా, ఇంత పెద్ద పాట అయినా ప్రతితరంలోను తెలుగు హృదయాలను గెలుచుకుంటూనే ఉందీ పాట.

తెలుగును మరో పదికాలాలు బతికించుకోవాలంటే ఈతరం వారు చేయవలసిన ముఖ్యమైన పని, సాహిత్యంలో మాణిక్యాల్లాంటి పద్యాలను, పాటలను ఆధునికపద్ధతిలో సంరక్షించుకోవాలి. పదిమంది కలిసినప్పుడు పాడుకోవాలి. అందులోని పద ప్రయోగాల ప్రత్యేకతలను తెలుసుకోవడానికి ప్రయత్నం చేయాలి. ముందుతరాలవారికి పరిచయం చేయాలి.

'తాళ్లపాకవారిని (అన్నమయ్య) చదవందే తెలుగు రాదు,' అన్నారు వేటూరి ప్రభాకరశాస్త్రి.

మల్లాదివారి పాట అర్థమయిందంటేనే మనకి తెలుగు వచ్చినట్టు. ❀



డా॥ పంతుల సుధారాణి హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం నుంచి పీహెచ్‌డి పట్టా పొందారు. ప్రస్తుతం హైదరాబాద్‌లోని ప్రభుత్వ కళాశాలలో తెలుగు ఉపన్యాసకురాలుగా ఉద్యోగం చేస్తున్నారు. తెలుగు సాహిత్యంతో పాటు పాత తెలుగు సినిమాలు, పాటలంటే చాలా ఇష్టం. ఆ ఇష్టంతోనే పాత తెలుగు సినిమా పాటలను వ్యాఖ్యానిస్తూ వ్రాసుకున్న బ్లాగు పోస్టులలో ఇది ఒకటి.

కథ

* డా॥ వి. చంద్రశేఖరరావు

# మోహరుతువు



ఆడిటోరియం లోపల,

అనేక జ్ఞాపకాల బరువుతో మోహిని.

సాయంకాలం ఆరు గంటలు దాటింది. ఆడిటోరియం కిటికీల పైన పిచ్చుకలు, పావురాళ్లు కొత్త పాటలు పాడే ప్రయత్నంలో ఉన్నాయి. కిటికీలోంచి సాయంకాలపు ఆకాశం కెంజాయ రంగు ముఖంతో తొంగి చూస్తుంది.

ఆడిటోరియంలో ప్రదర్శన మొదలౌతుంది. మోహిని ముఖం చుట్టూ నిశ్శబ్దపు తెర.

నిశ్శబ్దానికి ఆవల, ఆమె గురించిన చర్చ, నినాదాలు, కేకలు. ఆడిటోరియం బయట మరో ప్రదర్శన జరుగుతుంది. ఆడిటోరియంలో ఉన్న ప్రేక్షకులు ఉద్వేగావస్థలో ఉన్నారు. వాళ్లకోసం రెండు ప్రదర్శనలు, బయట ప్రదర్శన ముగియాలని వాళ్లకు లేదు. అందులో సెన్సేషన్, థ్రిల్.

బయట, చెక్కబల్లలపై కూర్చున్నవాళ్లు, నినాదాలు చేస్తూ (మోహిని డౌన్‌డౌన్, ఫాసిస్టు మోహిని నశించాలి, మోహిని రాజీనామా చేయాలి, వగైరా), కేకలు వేస్తూ, వాళ్లు సంచలనాత్మకమైన నిర్ణయం కోసం ఎదురుచూస్తున్నారు. వాళ్లు తెల్లగా మిలమిలలాడుతున్నారు, దేవతల సంతానంలా (పూర్తి మేకప్‌తో వచ్చారు). మీడియా అంతా అక్కడే ఉంది. (సంగీత నాటక) అకాడమీ ఛైర్మన్ పదవికి మోహిని రాజీనామా చెయ్యాలని వాళ్ల డిమాండ్. బెంచీలపై కూర్చున్న కళాకారులు ఒక్కొక్కళ్లు ఒక్కో సంఘటన (మోహిని నిర్ణయాలకు వ్యతిరేకంగా) చెబుతున్నారు. వేరు వేరు నాటకాలలోని దృశ్యాలన్నీ ఒకదానితో ఒకటి మిక్స్ అయినట్లుగా అక్కడ వందలాది సంభాషణలు.

బెంచీల కవతల పాతికమంది యువ కళాకారులు (శిష్యులు, అనుచరులు వగైరా) మోహిని జీవితాన్ని వీధినాటకంగా ప్రదర్శిస్తున్నారు. వాళ్లకు కాస్త ఎడంగా ఇబ్రహీం నిలబడి ఉన్నాడు. మాటిమాటికీ తన చేతులవైపు చూసుకుంటున్నాడు. ఆకాశంవైపు, అస్తమిస్తున్న సూర్యుడి వైపు, కెంజాయ రంగు సాయంకాలం వైపు చూస్తున్నాడు. 'ఇక మోహిని కథ ముగింపుకు వచ్చింది,' అని రెండు మూడుసార్లు గొణుక్కున్నాడు.

*

ఆడిటోరియం లోపల.

తాత్వికతను పులుముకొన్న ముఖాలు. కృత్రిమమైన గాంభీర్యం, కాస్త వెలుగు, కాస్త చీకటి మిళితమైన కొయ్య బొమ్మలు.

స్టేజి పై డాన్స్ బాలే. కొరియన్ అమ్మాయిలు రంగుల బొమ్మల్లా సాగుతూ, కదిలే శరీరాల్లోంచి, మార్మికమైన అలజడిని సృష్టిస్తున్నారు. ప్రేక్షకుల ముఖాలు మాత్రం, ఒక్కలాగే వేలాడదీసిన చర్మపు బొమ్మల్లా, బొమ్మలు కదిలినట్లే మధ్యమధ్యలో చప్పట్లు.

ముందు వరసలో కూర్చుంది మోహిని. ఆవేళ్టి ప్రదర్శనకు ముఖ్య అతిథి. నాట్యంలో లీనమైపోవాలని ప్రయత్నిస్తుంది. కానీ ఏదో నిస్సత్తువ. లోపలి ప్రపంచాలు కూలిపోతున్నట్లు. 'బ్లాక్ అవుట్, బ్లాక్ అవుట్, బ్లాక్ అవుట్' అంటూ గొణుక్కుంది. ఎర్రటి




*తెలుగుకథకి స్వప్నాల్ని పూయించిన వెలుగు వృక్షం డా॥ వి. చంద్రశేఖరరావు. ముప్పై ఏళ్లు నిర్విరామంగా కథలు రాసిన ప్రత్యేకత ఆయనది. మనుషుల్ని, మనుషుల కలల్ని, గాథల్ని, గాయాల్ని కథాగానం చేసినవాడు. ఐదు సంపుటాలుగా విస్తరించిన ఎనభై కథల కథావ్యవసాయం ఆయనది. అంతేకాదు, రాసిన మూడు నవలలు- ఒకటి ఆటా బహుమతి (ఐదు హంసలు), మరొకటి చతుర బహుమతి (ఆకుపచ్చదేశం), ఇంకొకటి నవ్య వీక్లీ బహుమతి (నల్లమిరియం చెట్టు) అందుకున్నాయి. తెలుగు కథకు అపారమైన విస్తృతిని, గౌరవాన్ని కలిగించి తనదైన ముద్ర వేసిన కథకుడు. రైల్వేలో ఉన్నతోద్యోగిగా పదవీవిరమణ చేసి విరివిగా రాయాల్సిన సమయంలో అనారోగ్యంతో 8 జులై 2017న అకారణంగా వెళ్లిపోయారు. ప్రతి ఏటా ఒక యువ కథకుడికి వారి పేరు మీద కుటుంబసభ్యులు పురస్కారాన్ని అందజేస్తున్నారు.*

తెర స్టేజీపై ఎగురుతుంది. అలలాగ అన్నివైపులకు పాకుతూ, దుఃఖభరితమైన గీతం. చాలా వయొలెన్లు, పియానోలు కలిసి రోదిస్తున్నట్లుగా, లోపలి భాగాల్ని చీల్చుతున్నట్లు, దేవతల కవాతులా డాన్సర్లు, వలయాలు వలయాలుగా ఏర్పడి, విడిపోయి, మధ్య లోంచి ఒక రూపం, క్రమంగా స్టేజినంతా ఆక్రమిస్తూ హఠాత్తుగా వెలుగు, ధ్వని రెండూ ఎక్కువయినాయి. స్టేజి నిండా భగ్గుమన్న బంగారు రంగు. ఆ రంగు లోంచి తథాగతుడి రూపం.

మోహిని కళ్లు రెండూ మూసుకొని, చెవుల్లోకి ఏ ధ్వనీ ప్రవేశించనీయకుండా క్షణంసేపు ఆ ప్రదేశం లోంచి విడిపోయి, తన్ను తాను అపరిచితంగా మార్చుకొని, ఎవరికీ చెందనట్లు కూర్చుంది. బయట కోలాహలం (అరుపులు, నినాదాలు) లోపలికి తోసుకొస్తున్నాయి. గాఢంగా నిట్టూర్చి, రెండు చేతుల్ని తలపై పెట్టుకొని శప్త యోగినిలా కూర్చుంది.

స్టేజిపై మరో డాన్సు మొదలైంది. తెల్లటి ముఖాలు. ముఖాల నిండా వెలిగే నవ్వులు. ఏడు రంగులుగా చీలుతూ, మళ్లీ కలుస్తూ. నేపథ్య సంగీతంలో తాత్వికత నశించి, భౌతికస్థాయిలోకి వచ్చింది. క్లారినెట్, డ్రమ్స్, మధ్యలో ఫ్లూటు (కొయోటో). ఆడిటోరియంలో వేలాడదీయబడ్డ చెక్క ముఖాలన్నీ ఆ సంగీత ప్రవాహానికి ఊగిపోతున్నాయి. ఆడిటోరియంలోంచి బయటకువచ్చింది మోహిని. బయట కోలాహలంగా ఉంది. అరుపులు, కేకలు. మోహినిని చూస్తూనే మళ్లీ పెద్దగా నినాదాలు. బల్లలపై కూర్చున్న వాళ్లందరూ, కళాప్రపంచంలో అత్యంత ప్రముఖులు, గాయకులు, నాట్య ప్రముఖులు. థియేటర్ ప్రయోక్తలు, కవులు. ఆసక్తిగా అటువైపుకు చూస్తూ నిలబడింది.

హఠాత్తుగా మోహినికి కళ్లు తిరిగినట్లుగా తోచింది. మనుషులందరూ నల్లగా కనపడుతున్నారు. తను పూర్తిగా అదృశ్యం అయిపోతున్నట్లు, ఎవరో మోహినిని బలంగా ఒడిసిపట్టుకున్నారు. అంతా



చీకటి చీకటిగా. 'బ్లాక్ అవుట్, బ్లాక్ అవుట్' అంటూ గొణుక్కుంది. నలుగురైదుగురు ఆమె చుట్టూ మూగారు. ఫరవాలేదంటూ సైగచేసి లోపలికి నడిచింది.

మధ్యలో 'ఫోన్' రింగ్ అయ్యింది. తీసి చూస్తే 'N' దగ్గర నుంచి. మాట్లాడాలనిపించలేదు. గట్టిగా నిట్టూర్చి ఫోన్ ఆపేసింది. మరో నాలుగుసార్లు మోగింది. 'N' దగ్గర నుంచే. అధికారం దూరమయిన రోజులివి. అశక్తంగా, కోపంగా ఉన్నాడు 'N'.

నాట్యం ముగింపుకొచ్చింది. అద్భుతమైన రాగాలు. తాంత్రిక శక్తులేవో ఉన్నట్లుగా. బుద్ధుడి సౌందర్యాన్ని వివరిస్తూ. భగవంతుడికి కూడా సౌందర్య భాష అవసరమా అనుకుంది. భక్తి, సెక్స్, అధికారం అన్నింటిలో ఈ సౌందర్యభాషే వినియోగం అవుతుంది, అనుకొని నవ్వుకొంది. ఆడిటోరియంలో చప్పట్లు (చెక్కబొమ్మలు టపాటపా కొట్టుకుంటున్నట్లు). తరువాతి నాట్యం మొదలుకావడానికి ముందుగా, టీమ్ మేనేజరు, నాట్యంలో చేసిన ప్రయోగాల్ని వివరిస్తున్నాడు. అకాడెమీ తరపున నాట్య బృందానికి అవార్డులివ్వమని, ఏదైనా మాట్లాడమని మోహినిని ఆహ్వానించారు. ''శ్రీమతి మోహిని సుందరం, కలైమామణి, నాట్యసుధ బిరుదులు. దాదాపు పన్నెండు వందల ప్రదర్శనలు. కెనడా, అమెరికా జపాన్‌లలో ప్రదర్శనలు.'' మోహిని బయోడేటా చదువుతున్నారు. లేచి నిలబడింది. చీకటి చీకటిగా వుంది. కళ్లు తిరుగుతున్నట్లుగా. ఎక్కడో ఒక మహా నగరం కూలిపోతున్నట్లుగా. కూలిపోతున్న శబ్దం గాలితెరలపై నుంచి ప్రయాణించి, ఆడిటోరియంని చుట్టుముట్టినట్లుగా. పొడవాటి సొరంగం. ఎప్పటికీ బయటి ద్వారం కనబడదు. సొరంగంలో ఆక్సిజన్ అయిపోయి, ఊపిరాడనితనం. బ్లాక్ అవుట్, బ్లాక్ అవుట్ అంటూ గొణుక్కుంది. మైకు ముందు మోహిని.

''మిత్రులారా, స్టేజిపైకి వస్తుండగా, నేనొక కల కన్నాను. కలలో నేను అదృశ్యం అవటాన్ని చూశాను. హఠాత్తుగా నేను అస్థిపంజరంగా మారిపోటాన్ని చూశాను. నేనింకా కలగంటూనే ఉన్నాను నా మరణాన్ని.'' హాలులో పెద్దగా కలకలం.



ఆమె పి.ఎ. ఆమె పక్కకు వచ్చి చెవిలో ఏదో గొణిగాడు. టైపు చేసిన ఉపన్యాసాన్ని ఆమెకు ఇవ్వబోయాడు. అతన్ని వట్టించుకోకుండా, ''కలను తరిమివెయ్యాలని ప్రయత్నిస్తున్నాను. సాధ్యం కావటంలేదు. కలను, కలలోని మరణాన్ని నేను మోస్తూనే ఉన్నాను.'' క్షణంసేపు ఆపి మోహిని కళ్ల నీళ్లు తుడుచుకుంటూ... పి.ఎ. ఆమెను అనునయించడానికి, పక్కకు తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నాడు.

''మిత్రులారా, బహుశా ఇది నా చివరి మీటింగ్ కావచ్చు. అకాడెమీ ఛైర్మన్‌గా రాజీనామా చెయ్యమని బయట గొడవ జరుగుతుంది. ప్రభుత్వం నన్ను రిజైన్ చెయ్యమని అడగవచ్చు. ప్రపంచంతో నా చివరి సంభాషణ ఇదే కావచ్చు. అందుకే నా గురించిన నాలుగు విషయాలు మీతో మాట్లాడాలనిపిస్తుంది. నా కథ వినండి. ముఖ్యంగా కొత్తతరం కళాకారులు శ్రద్ధగా వినాల్సిన కథ ఇది.''

*

అప్పుడు ఇరవైయేళ్లు. అన్నీ చేతుల్లోకి యిమిడినట్లే యిమిడి జారిపోయే వయసు. ప్రపంచం నా విహార ప్రదేశంలా తోచేది.

జ్ఞాపకాలన్నీ అట్లాగే ఉన్నాయి. పరదాలన్నిటికీ నిప్పు అంటుకున్నా దృశ్యాలట్లాగే నిల్చి ఉన్నాయి.

మా నాయనమ్మ గదంటే నాకెంతో యిష్టం. గది నిండా గజ్జెల చప్పుడు. డెబ్భై ఏళ్ల వయసులోనూ ఎంతో సమ్మోహనంగా నాట్యం చేసేది! నా తొలి గురువు తనే. 'శరీరం కాదు, ఆత్మ నర్తించాలి. లోపలి నుంచో జ్వాల బయటకు రావాలి,' అంటూ వివరించేది.

నేను అందంగా ఉంటానని అనేవాళ్లు. నేనూ అట్లాగే అనుకునేదాన్ని. వందలాది ఫొటోలు నా గది నిండా. తెల్లని శరీరం, గులాబీ రంగు చెక్కిళ్లు (నిండుగా), వెడల్పాటి కళ్లు, పొడవాటి జడ (నొక్కుల నొక్కుల జుట్టు) నా శరీరం గురించి, నా నాట్యం గురించి నాకెంతో గర్వంగా ఉండేది.

సుందరాన్ని చూసిం తరువాత, మళ్లీ కొత్తగా పుట్టటం మొదలుపెట్టాను. సన్నటి దేహం, తీక్షణమైన కళ్లు, అతని నాట్యం చూసిన తరువాత సమ్మోహితం చెయ్యటం అంటే ఏమిటో అర్థమైంది. మనుషుల్లా కాకుండా దేవతల్లాగా నాట్యం చేసేవాడు. వేగంగా కదిలే శరీరం. అతని శరీరంలోంచి శక్తి ఏదో బయటకు చిప్పిలి, స్టేజి అంతా శక్తి వలయంలా మారిపోతుంది. అయస్కాంతంలా కట్టి పడేస్తుంది.

నేను మళ్లీ మొదలుపెట్టాను. కొత్తగా నోట్‌బుక్‌తో సహా, మళ్లీ పాఠాలు నేర్చుకుంటున్నట్లు. కొత్త ప్రయోగం. శరీరాన్ని అవయవంలా కాకుండా శక్తి మండలంలా భావించటం. కొత్త తలుపులు తెరిచాను. సుందరాన్ని అధ్యయనం చెయ్యటం మొదలుపెట్టాను. సుందరాన్ని చూస్తున్నప్పుడు వింత భావన. అతనిలోని శక్తినంతా దొంగిలించి వెయ్యాలని.

కొత్త సూర్యోదయాలు, సుదీర్ఘ ప్రయాణాలు. మద్రాసులో సుందరంతోపాటు ఇచ్చిన తొలి ప్రదర్శన, (డాన్స్ స్కూల్ తరపున). బాలెడ్, సుందరమే రూప కల్పన చేశాడు. కణ్ణగి కథ. నాట్యాన్ని పోయమ్‌లాగా చెప్పటం సుందరానికి తెలుసు. శరీరాన్ని దాటి మరో డైమన్షన్‌ను సృష్టించాడు. నది పొంగి నగరాన్ని ధ్వంసం చెయ్యటం ప్రేక్షకులు అనుభవించారు. ప్రోగ్రామ్ అయిపోయినాక కూడా ఎగిసి వస్తున్న నీళ్ల ప్రవాహాన్ని నేను చూశాను.

కాలం ఎగిరిపోవటాన్ని నేను గమనించాను. సుందరం ఒక్కడే, ఈ ప్రపంచంలో అనిపించటం మొదలుపెట్టింది. సుందరం అనే ఆలోచన లేకపోతే నేను శక్తిహీనంగా మారిపోవటం గమనించాను.

చిన్న చిన్న పట్టణాలు, హోటళ్లు, కిక్కిరిసిన ఆలయాలు, పచ్చని భూములు. విశాలమైన లాండ్ స్కేప్‌పై ప్రయాణాలు. మీనాక్షీ అమ్మవారి గుడిలో సుందరాన్ని పెళ్లి చేసుకున్నాను. (సుందరం బ్రాహ్మల కుర్రాడు కాదు.)

మహానదులు, నీటి కాలువలు, పంటచేలు అటు స్టేజిపై పౌరాణిక భూములు, యుద్ధం, విధ్వంసం, భగవంతుడు. ప్రదర్శన ముగిశాక వెచ్చని శరీర తీరాలు. సుందరం, శృంగార నాయకుడై దేవతల ఆట అనేవాడు.

రెండు గదుల అపార్ట్‌మెంట్, కుర్చీలు, మంచము తప్ప ఫర్నీచర్ లేని గది. అన్నిటికీ వెతుక్కోవటం. జీవితం అందమైన బాలెడ్ కాదని మెల్లగా అర్థం అవటం మొదలుపెట్టింది. అప్పట్లో ప్రదర్శనకు ఐదువేలు కూడా ఇచ్చేవాళ్ల కాదు. ట్రూప్‌లో మిగిలిన అమ్మాయిలు, మేకప్ ఆర్టిస్టులకు, నట్టువాంగం బృందానికి ఇవ్వగా ఐదొందలు కూడా మిగిలేవికావు. పెళ్లి చేసుకోవటం (పెద్దలను కాదని), విడిగా జీవించటం ఏమంత ఉద్వేగభరితమైన విషయం కాదని అర్థం కావటం మొదలుపెట్టింది. జీవితం ఇప్పుడు పొయిట్రీలాగా కాకుండా, అచ్చమైన ఆర్థిక శాస్త్రంలా కనబడటం మొదలుపెట్టింది. సుందరం పదాల పొదుపును నమ్మేవాడు. ఏదీ స్పష్టంగా వ్యక్తం చెయ్యడు (ఆఖరికి ప్రేమను కూడా). నిజానికి సుందరం అనే కలను నేనే వెంటాడి, రెండు చేతుల్లో పొదువుకొని, నా శరీరంలో దాచుకున్నట్లు, అతను మాత్రం ఏ కదలికా లేని స్వప్నవిశేషంలా ఉండి పోయేవాడు.

వెంకటేశ్వర కల్యాణం, భామాకలాపం (సరేసరి), రుక్మిణీ పరిణయం, ఈ పౌరాణికాల మధ్య సుందరం కొత్త ప్రయోగం చేశాడు. రిచర్డ్ బాక్ నవల 'జొనాథన్ లివింగ్‌స్టన్ సీగల్' నవలను డాన్స్ బాలేగా మార్చాడు. అందులో జొనాథన్‌గా సుందరం చేశాడు. మంచి రివ్యూలు వచ్చాయి. కానీ ప్రదర్శన కోసం నగల్ని అమ్మివేయాల్సి వచ్చింది. ఒక ట్రూప్‌ని ఏర్పాటుచేసుకోవాలని, డాన్స్ స్కూల్ పెట్టుకోవాలనే సుందరం కలలు నెరవేరలేదు.

నెలలో సగం రోజులు ఇంటిలోనే ఉండేవాడు సుందరం. తిరుగుతున్న ఫాన్, వెలుగుతున్న లైటు లాగే  అచేతనంగా పడి ఉండేవాడు. అచేతనమైన మూర్తిలో, అటూఇటూ వందలాదిగా విస్ఫోటనమవుతున్న భంగిమలు తోచేవి. ఇంటిలో పెద్దగా సంభాషణలుండేవి కావు. నాలుగైదు వాక్యాలో, పదాలో రోజు మొత్తంలో. అచేతనంలోంచి హఠాత్తుగా వెచ్చని జ్వాల రేగేది. వివస్త్రంగా ఉన్న శరీరపు రహదారిపై విధ్వంస నర్తనం చేసేవాడు సుందరం. ఆ శక్తికి నేను ధ్వంసమై, నాశనమై, అస్తిత్వ శూన్యంగా అవుతానేమో అనిపించేది. వైలెంట్ ఆర్గాజమ్. ఒక మనిషితో కాక వేలాది మనుషులతో సంగమిస్తున్న అనుభూతి.

రెండు గదుల అపార్ట్‌మెంట్‌లో ఏ వసతులు లేకుండా (ఏ.సి., ఫ్రిజ్ వగైరా), నిత్యం ఆకులు రాలుతున్నట్లుగా, సన్నటి వర్షపు తెమ్మెర కదులుతూ, ఆత్మ ఎక్కడెక్కడో తిరిగి, మధురమైన సంగతులన్నిటినీ సేకరించి తెచ్చినట్లుగా, హఠాత్తుగా, నా శరీరంలోంచి విడిపోయి, సుందరం మహానర్తనంగా మారేవాడు. ఆ నర్తనవేళ, అతను ఒట్టి శరీరంకాదు. జ్వాల, వాయువు, మహావాంఛ, దుఃఖం, మరణం, కొత్తగా పుట్టటం.

ఇల్లు సర్దుకోవటం, వంట చేసుకోవటం, చిన్న పనులేగాని, గొప్ప ఉద్వేగాన్ని కలిగించేవి. ఇంటి పనులన్నీ ఇద్దరం కలిసి చేసేవాళ్లం. కొత్త బాలే గురించి గంటల తరబడి మాట్లాడుకునేవాళ్లం. రాత్రి కోసం ఎదురుచూస్తూ ఉండేవాళ్లం. చెమట, శ్వాస, శరీరాలు అదృశ్యమై, ఆత్మలు రాత్రి పొడవునా వాయులీనం చెయ్యటం, అవి అద్భుతమైన రోజులు.

సుందరం సాయంకాలం నాలుగు గంటలకు డాన్స్ క్లాస్‌లకు వెళ్లేవాడు. (పదిమంది పిల్లలు) వచ్చేటప్పుడు గాయపడ్డ పక్షిలాగా వచ్చేవాడు. ఏదో అసంతృప్తి.

కుప్పలు కుప్పలుగా డాన్స్ అకాడమీలు ఉండేవి. కొన్ని అకాడమీలే బాలేని ప్రదర్శించేవి. వాటిల్లో గ్రూప్ డాన్సర్‌గా వెళ్లేదాన్ని. నెల కింతని జీతం. కొత్త నాట్యం ఏదైనా స్ఫురించినపుడు, సుందరం చాలా ఉద్వేగంగా ఉండేవాడు. వారాల తరబడి రీసెర్చి చేసేవాడు. ఇద్దరం కలసి ఒక నృత్య నాటకాన్ని ఆవిష్కరించేవాళ్లం. ఏ మారుమూల దేవాలయంలోనో (స్కంధగిరి) ఆ బాలేని ఆడేవాళ్లం. పదిమందో, ఇరవైమందో అనాసక్త ప్రేక్షకులు. ప్రదర్శనకు ఐదువందలు, ప్రసాదం. అయినా అదో అద్భుతమైన మోహయాత్రలా అనిపించేది.



సుందరం మాత్రం ఎందుకిట్లా జీవించటం అనేవాడు. నేను నవ్వేదాన్ని. సుందరం లోపల దగ్ధమవుతున్న మనిషిని నేను పసిగట్టలేదు.

వినాయక చవితి పండుగలలో నాలుగైదు ప్రదర్శనలు. చెక్కబల్లలు, దానిపై కార్పెట్టు, రోమియోలు, పోకిరీలు, బొత్తిగా ఆసక్తి లేనివాళ్లు, గాయపడ్డ హంసలా ఇంటికి వచ్చేవాడు సుందరం. రోజుల తరబడి గాయాన్ని మోసుకొని తిరిగేవాడు.

"ఎక్కువ ఆలోచించవద్దు. సొసైటీకి జబ్బు చేసింది," అనేదాన్ని.

"పెళ్లికి ముందు నాకెందుకు వివరించలేదు. ఇక రోజులన్నీ ఇట్లాగేనా" అని దిగులుపడేవాడు.

"ఇదంతా జోక్‌లా ఉంది. ఎందుకీ డాన్సులు, ఎంత టైము వృధా చేసుకున్నాము," అనేవాడు.

"ఇంతదూరం ప్రయాణించాక ఈ రోడ్డును వదిలేద్దామంటే ఎలా?" అంటే, "జీవితంతో మనం చేసిన ఖరీదైన ప్రయోగం," అని దిగులు పడేవాడు.

సరిగ్గా నాలుగు నెలల తరువాత జీవితంతో నిజంగానే ప్రమాదకరమైన ప్రయోగాన్ని మొదలు పెట్టాడు.

'N' అనే రాజకీయ నాయకుడి ఆఫీసులోకి పాదం మోపాడు. 'N' ఆధునిక గిరీశం. శకారుడు. రాజకీయాల్ని వృత్తివిద్య స్థాయికి తెచ్చినవాడు. అందమైన పోస్ట్ మోడరన్ కబుర్లు చెప్పేవాడు. గారడీవాడు మోళీ కట్టినట్లు మీడియాను లోబరుచుకున్నాడు. కొత్త ఎకానమీ, గ్లోబలైజేషన్ మంత్రాలు పఠించేవాడు. అధికారం అతని అంతిమ స్వప్నం. అందుకోసం ఏ వనరు ఉపయోగపడ్డా, అతను వదులుకోడు. కులం, ప్రాంతం, న్యూస్ పేపరు, టీవీ ఛానల్, కళ, సినిమా ఏదైనాసరే. సుందరంతో సంభాషణ కులంతో మొదలు పెట్టాడు. 'మన కులంలో ఇంతటి మహా కళాకారులెక్కడ?' ఆశ్చర్యపోయేడు. సుందరానికి కులం తోకను జోడించి అందరికీ పరిచయం చేశాడు. పార్టీ వార్షిక సమావేశాల్లో సుందరం బాలే ప్రదర్శితమైంది. సుందరం 'N' పార్టీలో కల్చరల్ ఎడ్వైజరుగా కొత్త జీవితం మొదలుపెట్టాడు.

కసి, పశ్చాత్తాపం, ప్రేమ, ద్వేషం, ఆరాధన, ఇంకా ఏవేవో అర్థం కాని భావనలన్నీ సుందరంలో కనపడేవి. "పొరపాటు చేస్తున్నావేమో," అన్నాను.

సుందరం వినిపించుకోలేదు. జ్వర తీవ్రతలో ఉన్నవాడిలా మారిపోయాడు. వేషం మారింది. భాష మారింది. 'N'కి కుడిభుజంలా మారాడు. పొలిటికల్ బాలేలు తయారుచెయ్యటం మొదలుపెట్టాడు. 'N' రాజకీయ సిద్ధాంతాలకు కాన్వాస్‌గా మారాడు.

భగవంతుడిలా నాట్యం చెయ్యగల సుందరం థర్డ్ రేట్ సెటైరికల్ థియేటర్‌గా మారిపోయాడు. నాట్యంలేదు. అంతా సంభాషణే. అద్వైతం లేదు (ఆర్తి) ఒట్టి ఎక్రోబిక్స్. ఇరవైయేళ్ల పిల్లలు, కాళ్లు చేతులు ఊపడమే నాట్యం అనుకునేవాళ్లు. వాళ్లతో ప్రదర్శన యిచ్చేవాడు. దానికి 'సింథసిస్' అని పేరు పెట్టాడు. (ఈ ప్రదర్శనల్లో సుందరం మాత్రం నాట్యం చేసేవాడు కాదు).

అర్ధరాత్రులు నేను నిద్రపోయాక, నిశ్శబ్దంగా లేచి, రాత్రి పొడవునా నాట్యం చేసేవాడు. (ఇదొక రకం దుఃఖ పడటం.)

అపార్ట్‌మెంట్ మారాము. నల్లకుంట నుంచి బంజారాహిల్స్‌కి. కొత్త పరిచయాలు, రాత్రి పార్టీలు. కులాలతో, స్టేటస్‌లతో పలకరింపులు.

ప్రియమైనదేదో క్రమంగా దూరమవుతున్నట్లు, పచ్చిక నిండిన కలల తోట, నగరపు రద్దీలో తప్పిపోయినట్లుగా ఉండేది.

సుందరం పక్కన ఇప్పుడు కులం పేరు చేరింది. రెండు మూడు బిరుదులు కూడా. నాట్యప్రవీణ, కలైమామణి (మద్రాసు వాళ్లది) వగైరా.

ఈ ప్రయాణంలో ఏమేమి పోగొట్టుకుంటున్నామో సుందరానికి వివరించినా, వినిపించుకునే మూడ్ లేదు. ఒంటరి దుఃఖం నాది. ఆకుపచ్చని నా ప్రేమలేఖ, రోడ్డు పక్కన ఎక్కడో జారిపోయింది. నా ఆత్మ పిట్టలా మారి, నా నగ్నదేహంపై షికార్లు చేసే ముచ్చట ఇప్పుడెక్కడ? రాత్రివేళలో ఆకాశంలో ఎర్రటి మంటలు కన్పిస్తున్నాయి.

ఢిల్లీ తెలుగు సంఘంలో నాట్య ప్రదర్శన సుందరం జీవితంలో ముఖ్య ఘట్టం. 'N' దీన్ని

సుందరానికిచ్చే 'కానుక'గా ఏర్పాటుచేశాడు. తన పలుకుబడితో రాజకీయ ప్రముఖుల్ని (M.P., మంత్రులు), కళాప్రముఖుల్ని (మల్లిక, సోనాల్, రాజారెడ్డి వగైరా) ఆహ్వానించాడు. స్టేజిపై సుందరం జ్వాలలా వెలిగేడు. శరీరాన్ని ధ్వంసం చేసి, తుఫానులా, పెనుమంటలా నర్తించేడు. (సుందరంలో కళాకారుడు ఇంకా చచ్చిపోలేదు.) నాలుగైదు వార్తా పత్రికల్లో సుందరం గురించిన వ్యాసాలు. రాత్రికిరాత్రి సుందరం ప్రముఖ నాట్యాచార్యుడు అయ్యాడు.

ప్రదర్శన జరిగిన రాత్రి, 'N', సుందరం గౌరవార్థం పార్టీ ఇచ్చాడు. వైన్, ఖరీదైన సెంట్, రాత్రి పన్నెండుదాకా సాగింది. గదిలో, సుందరం కోసం (అద్భుతమైన అతని నాట్యం చూసిన పరవశంలో) రంగు పిట్టలా కువకువమంటూ ఎదురుచూస్తూనే ఉన్నాను. ఒంటి గంటకు సుందరం వచ్చాడు. ఆర్గాజమ్‌లేని సెక్స్ అంటే అర్థమయింది మొదటిసారిగా.

మరో రెండేళ్లలో సుందరం కథ పూర్తిగా మారిపోయింది. 'N' ముఖ్యమంత్రి అయ్యాడు. సుందరం సంగీత నాటక అకాడమీకి ఛైర్మన్, ప్రభుత్వానికి కల్చరల్ ఎడ్వైజరు అయ్యాడు. క్యాబినెట్ మంత్రి హోదా.

ఇద్దరం కలిసి పది నిముషాలు మాట్లాడుకోవటం అరుదైంది. మా యిద్దరికే పరిమితమైన 'భాష' అదృశ్యం అయిపోయింది. విశాలమైన గ్రానైటు భవనం. రాజదర్బారులాంటి ఆఫీసు. అధికారంలాంటి, అందంలాంటి, మత్తులాంటి, మోహంలాంటి జీవితం. కారు, పి.ఎ., సెక్యూరిటీ. గొప్పగొప్ప కళాకారులు అతనికోసం ఎదురు చూడటం. సుందరం ఆహార్యం మారింది. లోపల నుంచి ఒక కొత్త వ్యక్తి సమస్తాన్ని చీల్చుకొని బయటకు వస్తున్నాడు. కొత్త అవతారం యిది.

'వినిర్మాణ దేహాలు' పేరుతో డాన్స్‌పై ఒక సెమినార్ జరిగింది హైదరాబాద్‌లో. ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన నాట్యకళాకారుల్ని ఆహ్వానించారు. విలియమ్ ఫోర్‌సైత్ (లండన్), ఎలవీన సెల్వాని (పారిస్) మారిస్ బిజార్డ్ (పారిస్), మల్లికా సారాబాయ్, సోనాల్ మాన్‌సింగ్, చంద్ర లేఖ, మద్రాసు కళాక్షేత్ర వాళ్లు. (భారతీయ) నాట్య సాంప్రదాయం రెండుగా చీలిన సందర్భం అది. సుందరం కొత్త ప్రవక్తగా అవతారం ఎత్తాడు. 'అభి నయాలు, ముద్రలువద్దు. భరతుడి సాంప్రదాయాలూ వద్దు. పౌరాణికగాథలు చెప్పటం మానేద్దాం,' అంటూ ప్రకటించేడు. "శరీరాన్ని ఒక కొత్త రూపంలోకి ప్రవేశపెడదాం. ఎయిరో బిక్స్, అసం బద్ధమైన కదలికలు కలిసిన రూపం. ఐరిష్‌జిగ్, కాలిస్థిటిక్స్, యోగ, నిశ్శబ్దం ఇవి చాలు. దీన్ని మ్యుటేషన్స్ అందాము,' అన్నాడు.



ఈ కొత్త నాట్యాన్ని ప్రాక్టీస్ చేస్తూ హతాశురాలనైనాను. ఏదో తెలియని దృశ్యతీరాల్లో చిక్కుబడిన యాత్రికురాల్లా మారాను. సాంప్రదాయబద్ధమైన అలరిప్పు లేదు, వర్ణంలేదు. సరికొత్త రూపం. అపరిచితమైన శబ్దాలు. సుందరం చేసిన ఈ కొత్త నాట్య రూపంపై చాలా చర్చ జరిగింది. నాట్యం ఆత్మ దర్శనం దశను దాటి మోహదర్శనం స్థాయికి వచ్చింది. ప్రేక్షకుల్లో ఒక సంభ్రమం, భయం, జుగుప్స (ఫాసినేషన్ అంటాడు సుందరం). నాట్యం చివరిలో లింగం, యోని ముద్రలతో, దాదాపు పోర్నోగ్రఫీ స్థాయికి వెళ్లింది.


కళాక్షేత్ర వాళ్లు, ఈ నాట్యాన్ని తీవ్రంగా నిరసించారు. ఇది భగవంతునికి వ్యతిరేకం (ఏంటీ గాడ్ ఆఫ్ డాన్స్‌గా సుందరాన్ని నిందించారు). అయితే బయటి దేశాల నుంచి వచ్చినవాళ్లు దీన్ని ఎంతో అభినందించారు. విలియం ఫోర్‌సేత్ దీన్ని క్లాసిక్ ఫాంటసీగా మెచ్చుకున్నాడు.

'N' ఆ సెమినార్‌కి ముఖ్య అతిథి (ముఖ్య మంత్రి హోదాలో) నాట్యాన్ని గ్లోబలైజ్ చేయ్యాలని,

ముఖ్యంగా విదేశీయులకు (పర్యాటకులకు) నచ్చేలా మార్చాలని. పురాణ కథలు తగ్గించి, నాట్యంలో స్పీడు పెరగాలని, నాట్యం వినియోగ వస్తువుగా మారి విదేశీమారకం తెచ్చి పెట్టాలని వివరించేడు. టూరిస్టు డిపార్ట్‌మెంటును, లలితకళా అకాడమీతో అనుసంధానం చేసి, నాట్యోత్సవాలను ఏర్పాటుచెయ్యాలని ఆదేశించాడు.

దృశ్యం మారింది. అకాడమీ షాపింగ్‌మాల్ అయ్యింది. కాస్త నాట్యం, కాస్త వైన్, కావలసినంత తిండి. కొత్త ఆడిటోరియాలు నిర్మాణం అయ్యాయి. కొత్త కళారూపం గురించి విరివిగా ప్రచారం జరిగింది. నాట్యం (లేదా ఏ కళారూపమైనా), వస్తురూపం అని, ప్రయోగం, రూప విచ్ఛేదం దానికి అవసరమని, అది ఒక ఎంటర్‌ప్రైజ్‌గా మారి, వినిమయం జరగాలని. వెస్ట్‌బెర్లిన్‌లో మొదటి విదేశీ ప్రదర్శన ఇచ్చాడు సుందరం. ముప్పయి ఆరుమందితో నాట్యం. (ఆంధ్ర వంటలు, చేనేత వస్తువులు ఆర్థిక విధానాల గురించి ప్రచారం కూడా వెంటవెళ్లేయి.) ఆ తరువాత ఫ్రాంక్ ఫర్ట్‌లో, పారిస్‌లో. సుందరం జైత్రయాత్ర అజేయంగా కొనసాగింది.

సుందరం ట్రూప్‌లో ఇప్పుడు నేను లేను. నేను లేకపోవటం గురించి సుందరం దిగులుపడలేదు.




ఇంట్లో వంటరిగా, నిశ్శబ్దంగా, దిగులుగా కూర్చునే దాన్ని. గాజుబొమ్మలా (లేడీస్ అండ్ జంటిల్‌మెన్ మీ భాషలో దీన్ని డిప్రెషన్ అంటారు) ఆత్మ ముక్కలు ముక్కలుగా చిధ్రమై ఏ ముక్కలో నా అసలు ముఖం ఉందో తెలుసుకోలేనితనం. ఒకరోజు సుందరాన్ని అడిగాను, "మళ్లీ మునుపటిరోజులు మనకు తిరిగివస్తాయా" అని.

"ఎవరి రోజులు నీవా, నావా?" అన్నాడు.

"మనిద్దరివి కావు. ఆత్మలవి. జీవనస్పర్శవి," అన్నాను వైన్ చప్పరిస్తూ.

"ప్రపంచాన్ని మన పాదాల దగ్గరకు తెచ్చి పడవేశాను. గమనించలేదా? వచ్చే నెల పారిస్‌లో, డాన్స్ ఫెస్టివల్‌లో పాల్గొంటున్నాను. కొరియోగ్రాఫర్లందరూ కలలు కనే ఉత్సవం. ఇది మన విజయం కాదా?" అన్నాడు నావైపు అసహనంగా చూస్తూ.

మా కథలోకి మూడో పాత్ర వచ్చిన సందర్భం అది. ఆ పాత్ర ఉనికిని, నేను గమనించేలోపలే ఎన్నో సంఘటనలు జరిగిపోయాయి.

ఆ పాత్ర పేరు ఇబ్రహీం. పాతబస్తీలో కూలిపోయిన మేడ. మేడ చుట్టూ చెత్త, మురికినీరు పేరుకుపోయి, అటువైపు నడవటం కూడా కష్టం అనిపించే ప్రదేశం. అది ఇబ్రహీం నివాసం.

ఇబ్రహీం... గొప్ప గాయకుడినని ఎప్పుడూ చెప్పే వాడు కాదు. క్లబ్బుల్లోనూ (ఇప్పుడు నెక్లెస్‌రోడ్డు పార్టీల్లో), హోటళ్లలో పాటలు పాడేవాడు. 'N' అధికారంలోకి వచ్చినాక టూరిస్టుల హవా పెరిగి, ఇబ్రహీం పాటలు చూస్తుండగానే పాపులర్ అయ్యాయి. (రెండు ప్రైవేటు ఆల్బంలు కూడా వచ్చాయి). అతని పాటలు ఆత్మలోంచి ఆత్మలోకి ప్రయాణిస్తాయి. కొద్దిగా ఉర్దూ గజల్స్ నుంచి జనపదాల (దరువులు) నుంచి కమ్యూనిస్టుల పాటల్లోంచి, తెలంగాణా పల్లెల నుంచి సేకరించుకొన్న బాణీలు. గవ్వలు, చెక్కబల్లలు, గాజు సీసాలు, న్యూస్పేపర్ల నుంచి సంగీతాన్ని వినిపించేవాడు. మృదువైన కంఠ స్వరం,

నిర్మలమైన గొంతు. చార్మినార్ గల్లీలోంచి వచ్చే టీ ఘుమఘుమలు గుర్తు కొస్తాయి. ఖాకీపాంటు, టీషర్టు, కాన్వాస్ బూట్లు, అతి సామాన్యంగా ఉండే మనిషి. 'N'కి వ్యతిరేకంగా జరిగిన ఒక ఊరేగింపులో అతని పాటల్ని విన్నాను. ఆ పాటల్లోని నిసర్గ సౌందర్యానికి దిమ్మెరపోయాను. లాఠీచార్జీ, పోలీసు కాల్పులు (ఇబ్రహీంకి దెబ్బలు తగిలాయి).

అతని పాటల్లాగే అతను నివసించే గది ఒక అద్భుతం. ఏ అలంకారాలు, వస్తువులూ లేకున్నా మనసంత శుభ్రంగా ఉంది అతని గది. ఇబ్రహీం పాటలతో ఒక ఫోక్ బ్యాలేను నెక్లెస్‌రోడ్డులో (వీధి నాటకం లాంటి) ఇవ్వటం గొప్ప అనుభూతి. అంతా మరణమే అనుకొన్న చోట ఆశ మళ్లీ మొలకెత్తింది.

సుందరానికి ఇదో షాకు. తీవ్రమైన ప్రతిఘటన, గొడవలాంటివేమీ చెయ్యలేదు. "మన స్టేటస్ గురించి ఆలోచించవేమి?" అన్నాడు బరువుగా.

ఒక ఆశ్చర్యమైన కల. సుందరం, నేను, పక్కనే ఇబ్రహీం, ముగ్గురం ఒక యుద్ధంలోకి తోసివెయ్య బడ్డట్టు. నేనూ ఇబ్రహీం, సుందరానికి గతాన్ని గుర్తు చేసే ప్రయత్నంలో ఉన్నాము. సుందరం వందలాది మార్కెట్టు వస్తువులుగా మెటామార్ఫస్ చెందక ముందరి రోజుల్ని పాటలుగా వినిపిస్తున్నాము. యుద్ధ రంగం నుంచి, బయటకు వచ్చేద్దాం అని సూచి స్తున్నాం. కల సుందరం మరణంతో ముగియటం ఇప్పటికీ నాకు ఆశ్చర్యం.

ఒక అర్ధరాత్రి ఇబ్రహీం ఇంటిపై దాడి జరిగింది. ఇబ్రహీంని రెండు చేతులు వెనక్కు కట్టి, అతి రాక్షసంగా అతని నాలుకను కోసి వేశారు.

ఇబ్రహీం నాలుకను కోసివెయ్యటం అనే బీభత్స దృశ్యం, ఒక మెటఫర్‌లా నన్ను వెంటాడుతుంది. చరిత్రలోని ఒక పురాతన యుగం నాటి సంఘటనలా నన్నింకా వెంటాడుతున్న దృశ్యం అది. మనుషులు తెగిన అవయవాలుగా మారిపోయే కాలం అది.

ఈ సంఘటన గురించి తెలియనట్లే ప్రవర్తిం చాడు సుందరం. కొత్త అతిథులు, బహుమతులు, పూలబొకేలు, పద్యాలతో (కవితలతో) సత్కారం. "అధికారం, పెరుగుతున్న కీర్తి, చాలా సంస్థల్లో షేర్లు, సుందరం ది గ్రేట్. రాజభవనంలాంటి యింట్లో ఒక స్త్రీ, డిప్రెషన్‌లోకి వెళ్లి (తెగిపోయిన నాలుకల దృశ్యం నిత్యం వెంటాడుతుండగా), ఇల్లంతా వందలాది, వేలాది తెగిన నాలుకల గుట్టలా, నాలుకల గుట్టను నిత్యం ఊడుస్తూ, సుందరం కన్పిస్తే (ఫోరా పశువా పో, వెళ్లి పో అని) అరవాలనిపించి, అరవలేక, ఒక ఘనీభవించిన మౌనంలా మిగిలిపోయింది నేను. సుందరానికి నాకు మధ్యనున్న సున్నితమైన బంధం ఏదో తెగిపోయింది. విడిపోదామని ప్రపోజ్ చేశాను.

ఆగస్టు 17న సుందరం ఆత్మహత్యకు ప్రయత్నిం చాడు, బాత్‌రూమ్‌లో, మణికట్టు దగ్గర కోసుకొని. రక్తపు వరదలు. అంబులెన్స్, హాస్పిటల్, వందలాది ఫోన్‌కాల్స్, ప్రపంచవ్యాప్తంగా అతని గురించిన దిగులు. పన్నెండు గంటల తరువాత సుందరం చనిపోయాడు.

సుందరం సూసైడ్ నోట్‌లో- "కట్టుదిట్టాలు, ఆంక్షలు, 'N' నన్నో జైలులో బంధించాడు. నా ఆత్మను, కళను లాగేసుకున్నాడు. మోహిని క్రమంగా నాకు దూరమవుతుంది. నాకు ప్రియమైన నాట్యం ఇప్పుడు 'N'కు ప్రియురాలయింది. నా కలలన్నీ పూర్తిగా చచ్చిపోయాయి. రిజైన్ చెయ్యడానికి 'N' అంగీకరించలేదు. అతని సర్వ రహస్యాలు నాకు తెలుసు కాబట్టి నా జీవితం మొత్తం అతని దగ్గరే గడపాలని శాసించాడు. రిజైన్ అంగీకరించకపోతే చచ్చిపోతానని 'N'ని బెదిరించాను. 'N' నవ్వేడు. పెద్దగా నవ్వేడు. అధికార భవనమంతా మార్మోగేలా నవ్వాడు. ఆ నవ్వు వేలాది శబ్దాలుగా ప్రతిఫలనం చెంది నన్ను వెంటాడుతూనే ఉంది. ఎక్కుపెట్టిన తుపాకీలా అన్నివైపుల నుండీ ఆ నవ్వే. దానినుంచి విముక్తి లేదు- సుందరం" అని వుంది.

(ఈ నోట్ ప్రపంచానికి అందకుండా 'N' జాగ్రత్త పడ్డాడు).

ఏ వైపు నుంచీ ఓదార్పు లేదు. సానుభూతి, సందేశాలు, మెమోరియల్స్ అయిపోయినాక ఇల్లంతా, ఎడారిలా మారిపోయింది. క్రమంగా ఒక్కొక్క దృశ్యం, అదృశ్యం అవుతూ, ఇల్లంతా ఖాళీ

గా మిగిలిపోయింది. సుందరం మరణం సహజ మరణంగా ధృవీకరించబడింది. (మీడియా అంతా 'N' చేతిలో ఉంది). గొప్ప దుఃఖాన్ని నటించాడు 'N'. మారుతున్న సందర్భంలో, తూర్పు పడమరలను దగ్గరకు చేసిన ఘనత సుందరందే అన్ని ప్రస్తుతించాడు. ఒక ఆడిటోరియంకి సుందరం పేరు పెట్టడం జరిగింది. అకాడమీ కొత్త ఛైర్మన్‌గా నా పేరు ప్రకటించబడింది. తిరస్కరించే అవకాశం నాకివ్వలేదు. ఇద్దరు జర్నలిస్టులొచ్చి కెమెరాలు క్లిక్‌మనిపించారు. వందలాది పూల గుచ్ఛాలు ఇంటినిండా గుబాళించాయి. స్వయంగా 'N' ఇంటికొచ్చాడు. కళ్లు నవ్వుతున్నట్లే ఉన్నాయి. వెనక క్రూరత్వం స్పష్టంగా తెలుస్తుంది. ఇంటినిండా సెక్యూరిటీ. "మోహిని, నువ్వు మా ఆశ. సుందరంలేని కొరత తీర్చాలి. పార్టీలో ప్రముఖస్థానం వహించాలి. మొదటి నుంచి కళాకారులు ప్రేమించిన పార్టీ యిది," అంటూ ఆజ్ఞాపించి వెళ్లిపోయాడు. ఇంటినిండా సెక్యూరిటీ పేరుతో నాపై నిఘా, మళ్లీ కార్నివాల్ మొదలైంది. 'N'ని కీర్తిస్తూ నాటకాలు, బాలేలు, ప్రదర్శనలు, నెక్లెస్ రోడ్డు కొత్త సాంస్కృతిక ఉద్యమానికి మెటఫర్ అయ్యింది.

దేహం ఆధారంగా ఒక కొత్త నాట్యభాష సృష్టించబడింది. శరీరాలు ఉప్పొంగటాలు (ఆత్మల మరణం), మార్మిక స్వప్నాలు, క్షణాల్లో భగ్గుమనే ఆనందమూర్ఛనలు, శరీరాల సంగమమొకటే అంతిమ సందేశం. పునరుజ్జీవనమైన కొత్త కళల అంతర్యం యిదే. నా అంతరంగిక ప్రపంచంలోకి 'N' రాజకీయ సన్నిహితుల మొరటు పాదాలు బలిమిన ప్రవేశించటము, నా జీవితంలో అత్యంత విషాద ఘట్టం. ఆత్మల అవసరంలేని శరీర క్రీడ. పార్టీలో ప్రముఖుల ప్రియురాలిగా నాపై ముద్రపడింది. పార్టీ వ్యవహారాలు, నిర్ణయాధికారాలు నాపై పెట్టటం మొదలుపెట్టాడు 'N'. నా చుట్టూ పరివారాలు, పొగడ్తలు, కైవారాలు, సాష్టాంగపడుతున్న అధికారగణాలు. క్రమంగా నేను చచ్చిపోవటం మొదలుపెట్టాను. లోపలంతా ఖాళీ అయిపోయి, ఒట్టి శరీరంగా మిగిలిపోయాను. నగలు, చీరలు, పరిమళ ద్రవ్యాలు, బ్యూటీ పార్లర్లు, దృఢమైన శరీరాల పురుషులు, అన్నీ శరీర పోషణకు అవసరమైనాయి.

అధికారం ఒక ఆటగా, ఆయుధంగా మారి, మీడియోకర్లను మహా కళాకారులుగా సత్కరించాను, కళలేదు. అభ్యుదయంలేదు. అకాడమీ బజారుగా మారింది. వినిమయం, మారకంలేని ఏ కళా యిక్కడ బతకలేదు.

ఎన్ని ప్రదర్శనలు, ఎన్ని నిరసనలు, ఎన్ని ఏడుపులు ప్రదర్శించినా నేను రాజీనామా చేయను. ఉక్కుపాదాలు, అధికారపు బుల్లెట్లు నా దగ్గర ఉన్నాయి. ఇది 'N' మార్కు రాజుల కాలం. ఇక్కడ మృదువైన పరిష్కారాలు ఉండవు. రక్తసిక్తమైన పరిష్కారాలే.

ఇక ముగిస్తాను. ప్రదర్శన మళ్లీ మొదలుపెట్టండి.

*

స్టేజి దిగుతుండగా మళ్లీ కళ్లు తిరిగినట్లయింది మోహినికి. అపరిచితమైన లోకంలోకి జారిపోతున్నట్లుగా. ఎవరో ఆమెను వడిసి పట్టుకొని సీటు దగ్గరకు తీసుకొచ్చారు. 'బ్లాక్ అవుట్, బ్లాక్ అవుట్' అంటూ తనలో తాను గొణుక్కుంది. బయట ఆందోళన చేస్తున్న కళాకారులు ఒక్కొక్కళ్లే వెళ్లిపోయారు. రాత్రి దీర్ఘమైన నిముషాలుగా, మెల్లగా కదులుతుంది. ఇబ్రహీం ఒక్కడే, ఒక జ్ఞాపకం తాలుకు చివరి అడుగులా మిగిలి ఉన్నాడు. ఆకుపచ్చని లాన్ మధ్యలో, పొడవాటి చెట్టును ఆనుకొని, ఫ్లూట్ వాయిస్తూ, అజ్ఞాత గాథలను గుర్తు తెచ్చుకుంటున్నాడు. గాలితెరలపై గాఢంగా, బరువుగా కదులుతుందా పాట.

ఆడిటోరియం విషాద గాంభీర్యాన్ని ప్రదర్శిస్తుంది. ముద్రలు, భంగిమలు, కన్‌ఫెషన్స్ తరంగాలుగా ఎగిసి వస్తున్నాయి. మోహిని చెవుల్లో చిరపరిచితమైన శబ్దం. ఇబ్రహీం పాటలాంటి పాట. గొప్ప ఆశను కలిగించే పాట.

*ఆదివారం వార్త, 6 నవంబర్ 2005*

TM®

# FIA HOME FOODS

we love food



It all started with the passion for food and a simple idea. Within each individual home is a unique tradition and way of cooking, using age-old ingredients and recipes passed down to generations with love and care. We gathered a team of inspirational women to share and create their own recipes to bring back those nostalgic flavours to you.

Our idea is to deliver this love and care to your homes, in the form of our mouth-watering and remarkably fresh range of sweets, savouries and pickles. Just one taste will take you back to your sweet childhood memories and that's our guarantee!

Foodies In Andhra

#Luv Fia



TO ORDER FROM OUR EXQUISITE HANDMADE RANGE OF FOOD VARITIES
PLEASE VISIT OUR WEBSITE

www.fiahomefoods.com

# ఏవో..... కొన్ని గుర్తొస్తున్నాయి



వంశీ ఆలాపన 4

design: సత్యసుందరం

అనంతగిరి వెళ్లడానికి ముందు ఆ హెయిర్‌పిన్ బాండ్ నెంబర్ ఫైవ్ దాటేక కనిపించే ఆ నల్లటి ఎత్తైన కొండ మీద క్లైమాక్స్ సాంగ్ మొదలైంది.

సిరివెన్నెల షూటింగ్‌కని ఆ కెమెరామెన్ రఘు వెళ్లిపోవడంతో అతను చేసేపని ఆపరేటివ్ కెమెరామేన్ సుబ్బారావు చేస్తున్నాడు ఇప్పుడు. ఆర్టిస్ట్ జి. వరలక్ష్మి గారికి మేనల్లుడైన సుబ్బారావు, ఈ షూటింగ్‌లోనే పరిచయమైన డాన్సర్ శ్రీపద్మకి ప్రియుడైన సుబ్బారావు... ఆ పద్మ కూడా యూనిట్లో ఉండి పని చేస్తుండటంతో ఆ మనిషినే ఇష్టంగా చూస్తా చాలా ఇష్టంగా పనిచేస్తున్నాడు. నిజం చెప్పాలంటే ఆ సుబ్బారావే కాదు యూనిట్లో జనమంతా కూడా చాలా ఇష్టంగా పనిచేస్తున్నారు.

ఇంక భానుప్రియగారు పనిచేసే తీరు చూసి నోళ్లకి మాటపడిపోతుంది.

ఆ డైనమిక్ స్పీకర్లోంచి హెవీ వాల్యూమ్‌లో వినిపిస్తుందా పాట చివర్లో వచ్చే జతిస్వరం.

దానికి చాలా హెవీగా మూమెంట్స్ చేసినా భానుప్రియ చివర్లో పైకి లేచి ఆ నల్లరాయిమీద ధబాల్మని పడాలి.

ఈ షాట్ గురించి నిన్న రాత్రే చెప్పడంతో చాలా స్ట్రాంగ్ నీ-పాడ్స్ తేవడానికి తెల్లవారుఝామునే కారేసుకుని వైజాగెళ్లిన వాళ్ల కాస్ట్యూమర్ బాబు ఇంకా రాలేదు.

అదేంటో చిత్రం! ఈ క్లైమాక్స్ పాటలోలాగే ఒకటే గాలి ఆవేళ. ఆకాశమంతా కమ్మేసుకుంటున్నాయి నల్లటి మబ్బులు. ఇప్పుడో ఇంకాసేపట్లోనో దబదబా మొత్తేసేలాగుంది వాన.

ఇదంతా చూస్తూ ఒకటే ఇదైపోతున్న నేను నీ-పాడ్స్ కోసం వెళ్లిన కాస్ట్యూమర్ ఇంకా రాలేదని తెగ కేక లేసేస్తుంటే అదిరిపోతా వచ్చిన మేనేజర్లు, "వచ్చేస్తున్నాడు ఇదిగో తైడ దాటేశాడు... అనంతగిరి

దాటేశాడు," అంటున్నారుగానీ ఆ మనిషి రాడం లేదు.

దాంతో గాలిలాగే నా కేకలు పెరిగిపోతున్నాయి.

ఇంతలో అక్కడికొచ్చిన భానుప్రియ, "నా దగ్గర పాత కేప్స్ ఒక సెట్ ఉంటే వాటిని మోకాళ్లకి తొడిగేసు కున్నాను. షాట్‌కి నేను రెడీ," అంది.

నగారా ఆనయ్యింది. ఆ డైనమిక్ స్పీకర్లోంచి చాలా భయంకరమైన వాల్యూమ్‌లో వస్తుందా క్లైమాక్స్ సాంగ్‌లో ఆఖరి భాగం.

*గణగణ గణగణ గణగణ గణగణ*
*యగణ ఝుం*
*ధణధణ ధణధణ ధణధణ ధణధణ*
*ధగణ ఝుం*
*యగణ మగణం రగణ తగణం*
*తగణ రగణం యగణ జగణం*
*యగగణ మగగణ మగగణ యగగణ*
*యగణ మగణ తగణ రగణగ ఝుం*

ఈ సినిమా మొత్తమ్మీద ఎప్పుడూ ఎక్కడా చెయ్యనంత హెవీగా, అసలు ఊపిరేమాత్రం సలప నంత దారుణంగా మూమెంట్స్ చేస్తా చివర్లో చాలా ఎత్తుకి లేచి దబ్‌మని మోకాళ్లమీద పడిందా నల్లరాతి కొండ మీద.

నేనింకా కట్ చెప్పకముందే చూస్తున్న జనాల చప్పట్లు.

చూస్తే ఆ కిందపడ్డ భానుప్రియ కనపడలేదు.

ఏమైపోయిందా అని చూస్తుంటే, "ఆ చెట్టు వెనకున్న బండరాయి వెనక్కెళ్లారు," అందా శ్రీ పద్మ.

అ పక్కకి పరుగెట్టిన నేను ఆ బండరాయి దగ్గరకెళ్లాగి చూస్తే-

రెండు మోకాలిచిప్పలూ చితగ్గొట్టేసిన బాదం కాయల్లాగైపోడంతో రక్తం... డబ్బాలోంచి ఒలక బోసినట్టు ఒకటే రక్తం... వెచ్చటీ ఎర్రటీ రక్తం.

*

మద్రాస్ సినీలాబ్.

రాయపేట గౌడియా మఠం రోడ్డులో ఉన్న ఆ పాతకాలంనాటి ఆ మద్రాస్ సినీలాబ్‌లో ఈ ఆలాపన సినిమా ఎడిటింగ్.

ప్రసాద్ లాబ్ నుంచి అప్పుడే వచ్చిన రషెస్‌ని మాతోపాటు చూస్తున్న నిర్మాత పెళ్లకూరు అమరేంద్ర రెడ్డిగారు బొర్రాగుహల దగ్గరున్న ఆ ఎనభై రెండో





టన్నెల్లోంచి పరుగెట్టుకుంటా వస్తున్న హీరో హీరోయిన్ల స్లోమోషన్ షాట్ చూసి, "ఆహా అద్భుతం" అంటా అరిచేరు.

దాదాపు గంటన్నర పైన ఆ అరకు షెడ్యూల్లో తీసిన ఫస్ట్ బంచ్ రషెస్ చూసి బయటికొచ్చాక, 'చాలా బాగుంది,' అంటా ఫీలయ్యారా నిర్మాతలు.

ఆయన పక్కనే ఉన్న జగన్మోహనరెడ్డిగారు, "మొన్న అరకు వచ్చినప్పుడు ఒక వార్త విన్నాను. అది నిజమేనా?" అన్నారు.

"ఏ వార్త?" అన్నాను.

"అదే... ఇంతవరకూ తను యాక్ట్ చేసిన సినిమా ఏదీ చూడలేదంట ఆ హీరో మోహన్. ఎందుకంటే అది ఆయన సెంటిమెంటంట," అన్నారు.

"ఔనండీ నేనూ విన్నాను," అని మాత్రం అన్నాను. ఎందుకంటే నాకది ఒక్కడి మట్టుకే తెల్సు.

ఎడిటింగ్ మొదలైంది.

'ఆవేశమంతా ఆలాపనేలే...' అన్న పాట ముందు కట్ చేసి కిందున్న థియేటర్లో వేసి చూసుకున్నాక కొన్ని కరెక్షన్లు చెప్పాను.

చేస్తున్న అనిల్, "కాసేపట్లో బాపుగారు వస్తున్నారిక్కడికి," అన్నాడు.

"దేనికి?" అన్నాను.

"దేనికంటావేంటీ ఆయనక్కూడా నేనేగదా ఎడిటర్ని."

"దేనికంటే ఏ సినిమా పనిమీదా అని?"

"సినిమా పనని గాదు ఆల్విన్ వాచ్ కంపెనీవాళ్ల యాడ్ ఒకటి చేస్తున్నారు. దాని తాలూకు రఫ్ ఎడిటెడ్ వెర్షన్ చూడ్డానికి. దాంతోపాటు మన పాట కూడా చూపిద్దామా ఆయనకి?" అన్నాడు.

బాపూగారంటే ఇంతా అంతాగానంత అభిమానమైన నాకు, 'అయ్యో అంతకంటే భాగ్యమా?' అనిపించింది.

కాసేపయ్యాక వచ్చిన బాపుగారు ఆ యాడ్ చూడ్డం అయ్యేక మా పాట చూసి బయటికొస్తుంటే వారి కెదురైన నేను, "ఈ సినిమా పాటల కాసెట్టండి," అంటా అందించేను.

నవ్వుతా దాన్నందుకున్న బాపుగారు, "దీనిమీద మీ ఆటోగ్రాఫ్ కావాలి," అన్నారు.

"అయ్యో!" అంటా కంగారుపడతానే, "గురు తుల్యులు బాపుగారికి భక్తిశ్రద్ధలతో..." అని రాసేను.

దాన్ని తన ఖద్దరు లాల్చీ జేబులో పెట్టుకున్నా యన, "క్లాసికల్ డాన్స్ డ్రెస్ వేసుకున్న ఆ భానుప్రియ ఇనుస్ట్రుమెంట్స్‌ని ట్రాలీమీద లాక్కొచ్చే స్లోమోషన్ షాట్ చాలా బాగుంది నాకు," అంటా పొగుడుతుంటే అది నాకు వారి ఆశీర్వాదమనుకున్నాను. ఇంకా బాగా తియ్యి అంటా ఇచ్చిన టానిక్ సీసా అనుకున్నాను.

ఈ ఆలాపన ఎల్పీ రికార్డుకి సితార టైములో తీసిన హీరోయిన్ కన్ను ఫొటో వాడితే, "మాకు తీసింది ఆ సినిమాకి ఎందుకు వాడతారు?" అంటా చాలా గొడవ చేసేడా ఏడిద రాజా.

అతన్ని మందలించిన వాళ్లమ్మ జయలక్ష్మిగారు, "పోన్లే వాడింది అతను తీసిందే గదా, అందులోకీ మన వంశీయే గదా," అన్నారు.

ఒక వారంరోజుల్లో మొత్తం పాటల తాలూకు ఎడిటింగ్ పని పూర్తయింది. ఆ లాబ్ థియేటర్‌కొచ్చి చూసిన శ్రీకాంత్ నహతా చాలా బాగున్నాయని మెచ్చుకుంటుంటే బాపూగారు మళ్లీ వస్తే బాగుండ్ను అనుకుంటా తాపత్రయపడ్డానుగానీ ఆయన రాలేదు.

ప్రొడ్యూసర్లు ప్రసాద్‌లాబ్‌తో చేసుకున్న ఎగ్రిమెంటనుకుంటాను ఈసారి డబ్బింగ్ ఆ ప్రసాద్ 70 ఎమ్ఎమ్ వెనకాలున్న థియేటర్లో చెయ్యాలంట.

అంతా ఎవరి డబ్బింగులాళ్లు చెప్పుకుంటుంటే హీరోకి మట్టుకి దుర్గరవి చెప్పేడు. ఇంగ్లీషు వీర్రాజు వేషానికి ఎలాంటి అవస్తా పడకుండా ఆ మల్లిఖార్జున రావు చెప్పేడు. అన్వేషణకి డబ్బింగ్ చెప్పిన భానుప్రియ తర్వాత తీసిన ప్రేమించు పెళ్లాడు సినిమాకి, "చెప్పను ఎవరన్నా డబ్బింగ్‌లో ఎక్స్‌పర్ట్‌తో చెప్పించండి," అంది.

'సరే,' అనేసి సరితతో చెప్పిస్తే అదంతా రికార్డ్ చేయించుకుని ఒకటికి పదిసార్లు విని చాలా నేర్చుకున్నాక ఈసారి నే చెబుతానంటా ఆ సెవెంటీ ఎమ్మెమ్ థియేటర్‌కొచ్చి మైక్ పెట్టమంది. ఎక్కడా ఒత్తూ, పొల్లూ లేకుండా పదాన్ని ఎక్కడ పెంచాలో, ఎక్కడ తుంచాలో చాలా పక్కాగా చెప్పుకుంటా పోతుంటే కొత్తగా ఇన్‌స్టిట్యూట్‌నించొచ్చిన ఆ కుర్ర రికార్డిస్టులకి ఒకటే టెన్షన్.

రాళ్లపల్లిలాంటి చనువున్నవాళ్లు, "ఏదీ ఒక పాటెయ్యండి చూస్తాం," అంటుంటే అది ముందే తెల్సిన నేను టైమ్ వేస్టవుద్దని ఎడిటింగ్ రూమ్‌లో ఉంచేసెయ్యమని చెబుతున్నాను.

రీ రికార్డింగ్‌కి ముందురోజు ప్రొజక్షన్ చూసిన ఇళయరాజా, 'బాలూ పాడాల్సిన హమ్మింగ్ ప్లేస్ మెంట్స్ చాలాచోట్ల ఉన్నాయి కదా?" అన్నారు.

"విఠల్ (బాలూ పిఏ) గారికి ప్రోగ్రాం చెప్పేడు కళ్యాణం," అంటుండగా వచ్చిన కళ్యాణంతో, పాచా వీణతో పాటు ఇంకో వీణ, నర్సిమ్మన్ వయొలిన్, నంజప్ప ఫ్లూటూ అంటా కొంత ఎగస్ట్రా ఆర్కెస్ట్రా చెప్పేసి కారెక్కెళ్లి పోయేరు.

*

ప్రసాద్ డీలక్స్ థియేటరంతా పరమ చీకటి. పైన ప్రొజక్టర్ రూమ్‌లో ఉన్న ఆపరేటర్ వెంకటేష్ రీల్ రన్ చెయ్యడం మొదలెట్టేడు.





నీలం ఆకాశం, పచ్చటి కొండలు, వాటికంటే పచ్చటి ఆ నేలమీదున్న రైలు ట్రాక్‌కి దూరంగా ఉన్న ఆ లూప్‌లైను మీద పడుంది రైలుపెట్టె. దాంట్లో కూర్చున్న శివుడి దగ్గరకొచ్చిన సాంబడు పెద్దాయన నిన్ను రమ్మన్నాడ్రా అంటా ఎంత బామాల్నా కదల్లేదా శివుడు. దాంతో చాలా చిరాకొచ్చేసిన సాంబడు తిట్టు కుంటా ఇంటికొచ్చేసేడు.

శివుడొస్తాడని ఎదురుచూస్తున్న భీమశంకరం ఒంటరిగా వచ్చినా సాంబడిని చూసి, "ఏడ్రా వాడు?" అన్నాడు.

"రానన్నాడండి. మీరెళ్లి పిలిస్తే తప్ప వచ్చేలా లేడు," అన్నాడు సాంబడు.

'పోన్లే కుర్రాడూ పిల్చుకొద్దాం,' అనిపించిన భీమ శంకరానికి ఆత్మాభిమానం అడ్డురావడంతో వెళ్లనుగాక వెళ్లనని అందరూ కూర్చున్న వరసలో కూర్చున్నాడుగానీ మరి అన్నం తినబుద్ధవ్వక చెయ్యి కడిగేస్తుంటే వచ్చిన కాసులమ్మ, "అదేంటి లేచిపోయేరూ?" అంది.

"ఆకలిగా లేదు," అన్నారు భీమశంకరం.

"ఆడిమీద బెంగెట్టుకుని అన్నం మానేస్తే ఎలాగ బాబుగారూ?" అనేసా కాసులమ్మంటే, "బెంగా?.... నాకా?... ఆడిమీద నాకేంటి బెంగా?... వెళ్లి మాత్రలు పట్రా," అన్నాడా భీమశంకరం.

లోపలికెళ్లి కంగారుగా వచ్చిన కాసులమ్మ, "అయ్యయ్యో! మాత్రలు అయిపోయినియ్యి. వాడుంటే జ్ఞాపకంగా తెచ్చేవోడు," అంటా తెగ ఇదైపోతుంది.

లోపలి గదిలోంచి ఇదంతా చూస్తున్న ఉష, "పాపం వాళ్లబ్బాయి అలిగినట్టున్నాడే, చూడెలా బాధ పడ్తున్నారో," అంది మంగళతో.

అలా ఆ ఇద్దరూ అనుకుంటుండగా బయట గేటు దగ్గర చప్పుడు. చూస్తే అడుగులో అడుగేసు కుంటూ లోపలికొచ్చేడా శివుడు.

వాడికి ఎదురొచ్చిన భీమశంకరం, "ఇప్పటికి గుర్తొచ్చిందన్నమాట కొంప. అవున్లే కడుపులో కరకర లాడుంటుంది అందుకే వచ్చావు. నామీద ప్రేముం డొచ్చావేంటి? సాంబడు పిల్చినప్పుడొస్తే తమరి అహం దెబ్బతినదూ?" అంటా తెగ చెరిగేస్తుంటే లోపలికెళ్లిన శివుడు మళ్లీ బయటికెళ్లిపోతుంటే అదేంటీడూ అన్నట్టు చిత్రంగా చూస్తున్నాడా భీమశంకరం.

అంతలో అక్కడికొచ్చిన సాంబడు, "ఆడు ఆక లేసి రాలేదండి. మీకీ మాత్రలిచ్చిపోదా మనొచ్చాడు," అన్నాడు.

అంతే! ...వేదనతో మెలితిరిగిపోడం మొదలెట్టేడా భీమశంకరం.

చూస్తున్న మంగళ ఆ భీమశంకరం దగ్గరకొచ్చి, ''బాధపడకండి మాస్టారూ! కన్నకొడుకు. అతను మాత్రం మిమ్మల్ని విడిచిపెట్టి ఉండగలడా?'' అంటుంటే వాళ్లమధ్యలో నిలబడ్డ కాసులమ్మ,

''ఆడు ఈయన కన్నకొడుకు కాదండి. ఒక అనాథ. చిన్నప్పుడు స్టేషన్లో దొరికితే తీసుకొచ్చి పెంచుకుంటున్నారు,'' అంది.

అదంతా చూస్తున్న ఉష ఆ మనుషుల మానవ సంబంధాలకి కరిగి నీరైపోవడం, ఆమె మనసు ఆవిరై పోవడం మొదలైనియ్యి.

ఆ రీలంతా చూసిన ఇళయరాజాగారు మ్యూజిక్ మొత్తం ఓ పక్కనుంచి రాసుకుంటూ చుట్టూ మూగిన ప్లేయర్స్‌కి చెప్పే పని అరగంటలో పూర్తయి పోయింది. ఆ తర్వాత ప్లేయర్సంతా నోట్సుని ప్రాక్టీస్ చేసుకుంటుంటే తను కన్సోలింగ్ రూమలోకెళ్లేరు.

అరగంటైంది.... అంతా రెడీ అన్నాక మైక్స్ ఆనయ్యాయి.

వరుసగా కూర్చున్న వాళ్లందరితోపాటు భీమ శంకరం భోజనానికి కూర్చున్న షాట్ దగ్గర వీణ. ఎటో చూసి ఆలోచిస్తుంటే ఆ వేంపింగ్ మీద ఫ్లూట్ జాయి నయ్యింది. అదేంటి లేచిపోయారని కాసులమ్మ అడుగుతుంటే ఆకలిగాలేదంటా భీమశంకరం చెబుతున్నపుడు వాయిస్తున్న ఆ మిడిల్ ఫ్లూట్లోంచి అద్భుతమైన మ్యూజిక్. చూస్తుంటే ఎక్కడికో వెళ్లిపోతుంది సీను.

ఆ చీకట్లో గేటు తెరుచుకుని లోపలికొచ్చిన శివుడి దగ్గరకొచ్చిన భీమశంకరం, 'బాగా ఆకలెయ్యా డంతో ఇప్పుడు దిగడ్డావన్నమాట,' అంటా చెడామడా తిట్టేసేక లోపలికెళ్లిన కొన్ని క్షణాలకే వెనక్కొచ్చేసి బయటికెళ్లి పోతున్నాడా శివుడు. వాడ్నే చిత్రంగా చూస్తున్న భీమశంకరం దగ్గరకొచ్చిన సాంబడు, 'ఆడు ఆకలేసి రాలేదండి మీకీ మాత్రలిచ్చి వెళదామని వచ్చాడు,' అన్న వెంటనే ఆ భీమశంకరంలో పశ్చాత్తాపం మొదలైన వెంటనే దర్బారీ కానడాలో పార్థసారథి వీణ.

'పోన్లెండి మాస్టారూ కన్నకొడుకు,' అని మంగళ అంటుంటే, 'ఆడు వారి కన్నకొడుకు కాదండి. చిన్న పిల్లోడప్పుడు స్టేషన్లో దొరికిన అనాథ,' అన్న వెంటనే చూస్తున్న భానుప్రియ ముఖంమీద నర్సిమ్మనగారి సోలో వయొలిన్.

ఆ రీలు చూస్తా ఆ మ్యూజిక్ వింటున్న నాకు, 'ఇదేంటీ ఈ దృశ్యాలకి ఇలా ప్రాణాలొచ్చేసినియ్యి?' అనిపిస్తా గుండె లోపలి మండువా లోగిట్లోకి నన్ను సాగనంపేస్తున్నాయి. ఆంతర్యం ఆఖరి గుహలోకి నన్ను తీసుకెళ్లి దింపేస్తున్నాయి. విజువల్‌కి సంగీతం మాచ్ అయినప్పుడు ఆ ఫీల్ ఎన్నింతలు పెరుగు తుందో ఇప్పుడర్థమౌతుంది నాకు.

అదిసరే, రీల్ చూసిన మరుక్షణం ఇంత అద్భుతమైన సంగీతాన్ని ఇంత శరవేగంగా కంపోజ్ చేసి, కండక్ట్ చేసిన వెంట వెంటనే రికార్డ్ చేసెయ్యడ మేంటీ? ప్రపంచంలో ఫేమస్ మ్యూజిక్ కంపో జర్సయిన మిక్లోజ్ రోజ్సా, అలెక్స్ నార్త్, మొరికోని, వీళ్లంతా ఇంత ఫాస్ట్‌గా కంపోజ్ చేసి కండక్ట్ చేసిన స్వరకర్తలు కాదు. అందుకేనేమో ఎస్పీ బాల సుబ్రహ్మణ్యంగారు ఈ ప్రపంచంలో 8వ వింత అన్నారీ ఇళయరాజాని.

*

హీరో హీరోయిన్లు కల్సుకున్నప్పుడల్లా వచ్చే ఆ లవ్‌థీమ్ ఒకసారి దిలీప్ (ఎ.ఆర్. రెహమాన్) కీబోర్డులో, ఇంకోసారి సుధాకర ఫ్లూట్‌లో, మరోసారి పార్థసారథి వీణలో ప్లే అవుతుంటే నా మనసు ఆ చిమిడిపల్లి జలపాతాల్లో కెళ్లిపోతుంది. ఎనభై రెండో నెంబరు చీకటి టన్నెల్లో దాక్కుంటుంది. గాలికొండ శిఖరం మీదకెళ్లి కూర్చుంటుంది. ఇంక అరకు లోయలోకెళ్లిపోయి సాష్టాంగపడిపోతుంది.

రీల్లో ఆ లవ్‌థీమ్ వస్తున్నప్పుడల్లా ఏదో అబద్ధపు సాహిత్యం అనేసుకుని పాడుకోడానికి కంఫర్టబుల్ శృతిలో నేను పాడేసుకుంటున్నాను.

*

ఆ సాయంత్రం తొమ్మిదివందల యాభై అడుగుల పొడుగున్న ఆ ఏడో రీల్తో ఇంటర్వెల్ అయ్యింది.

ఆవేళ పౌర్ణమి. రాజాగారు తిరువణ్ణామలైలో ఉండాల్సిన రోజు. నాకోసం పని చేస్తా, ఆ సాయంత్రం కంపోజింగ్ రూమ్లోకెళ్లి మెడిటేషన్లో కూర్చున్నారు. ఆ థియేటర్ కుడిపక్కనున్న సిమెంటు మెట్టుమీద కూర్చున్న నేను నిశ్శబ్దంగా ఉదయిస్తున్న చంద్రుడ్ని చూస్తున్నాను. ఇంతలో నా భుజమ్మీద ఒక మెత్తని చెయ్యొచ్చిపడింది.

చూస్తే- వీణవాయించే పార్థసారథి.

గొప్ప వీణ విద్వాంసుడైన ఆ పార్థసారథి నన్ను, 'ఏరా వంశీ,' అంటే నేను, 'ఏరా పాచా' అంటాను. అందగాడైన ఆ అరవ బ్రాహ్మడు మలయాళంలో హీరోగా కూడా చేసేడు. ఒకసారాడు నామనారాయణ రాగంలో అద్భుతంగా వాయిస్తూ ఉంటే వినేసి పరిగెట్టుకుంటూ వచ్చిన బాలూగారు వాడి వేళ్లని ముద్దెట్టుకున్నారు. అలాంటి గొప్పోడ్ని ఒకసారి విజయా గార్డెన్స్లో బాపూగారికి పరిచయం చేస్తే, "ఈయనే కాదు వీళ్ల నాన్నగారు కూడా తెల్సు. మన సంపూర్ణ రామాయణం సినిమాకి వాయించారుగదా?" అంటా నవ్వేరు.

"ఏంట్రా! నన్నే చూస్తూ ఏంటీ ఆలోచిస్తున్నావ్? ఏవన్నా గుర్తు చేసుకుంటున్నావా?" అన్నాడు పాచా.

నవ్వేను.

"ఎప్పుడో చెప్పాను. మంచి బంగ్లా కట్టరా వంశీ.... దాని డాబాపైన తివాచీ మీద కూర్చుని వీణ వాయిస్తాను. నువ్వొక్కడివేరా ప్రేక్షకుడివి అని... గుర్తుందా?" అంటా గుర్తుచేసేడు.

"అవున్రా అన్నావ్," అంటా మళ్లా ఆ చంద్రుడ్ని చూస్తా రకరకాల ఊహల్లోకెళ్లిపోతున్నాను.

ఎప్పుడూ గాలి వీచే ఎత్తైన ఆ గాలికొండ వెనకాలే ఉన్నాయి నిత్యం నీళ్లని జార్చే చిమిడిపల్లి జలపాతాలు. మినుములూరులో ఉండే కాఫీతోటల్ని మించిపోయిన చీకటి వెలుగుల వెన్నెల తోటలు ఇంకో పక్కనున్నాయి. వాటికి దగ్గర్లోనే చాపరాయిలో బండ రాయి, దాని మధ్యలో వందల ఏళ్ల క్రితం బొర్రా గుహలు, ఇంకోపక్క మత్స్యగుండంలో ముక్కులకి కాడలు కుట్టిన చేపలు, మదగడలో చేసే మట్టి



సామన్లు. చొంపి గ్రామంలో తయారయ్యే బొమ్మలు. ముషిరిగూడలో అందంగా తయారైపోయే వెదురు సామాన్లూ అన్నీ అక్కడక్కడే ఉన్నాయి. వీటన్నిటి మధ్య లేతాకు పచ్చటి ఆ వెడల్పాటి పెద్ద మైదానం. ఎకరాల్లో ఉన్న అందాల మైదానం. దాని మధ్యలో ప్రపంచంలో ఎక్కడా లేని ఒక విచిత్రమైన భవనం. కారునలుపు రాళ్లతో కట్టిన భవనం. విశాలమైన హాలూ, గదులూ ఉన్న ఆ భవనంలో ఎక్కడా తిరిగే పంకాలు లేవుకానీ, మూలమూలలకీ నిత్యం వీస్తున్న గాలి. ఎక్కడా దీపాలు లేవు కానీ ఎప్పుడూ కాంతే. పగలంతా సూర్యుడి కాంతి, పౌర్ణమి రోజుల్లో వెన్నెల కాంతి. ఏమూలనించొస్తున్నాయో అత్తరు పరిమళాలు! అలాంటా భవనంపైన బూరుగుదూది పరుపులు. వాటిమీద పరిచిన పల్చని మెట్టూరు మల్లు దుప్పట్లు, దిళ్లు, బాలిసాలు.

ఇంకా దీపాలవేళ అవ్వకుండానే చంద్రోదయ మవుతుంది. ఆ గుండ్రటి వెలుగుల చంద్రుడి కాంతితో ఈ నల్లటి భవనం మొత్తం నిండిపోతుంది. అందాల చందమామ ఆకాశంలో అన్ని మూలలూ తాకేలాగ నవ్వుతుంటే తన వీణ పట్టుకుని స్లోమోషన్లో నడిచొచ్చిన అందమైన ఆ పార్థసారథి నవ్వుతా ఆ పరుపుమీద కూర్చుని నన్నే చూస్తూ శుద్ధ ధన్యాసి రాగంలో వాయిస్తా వుంటే చెవులతోపాటు కంటిరెప్ప కూడా ఆర్పకుండా వింటా, 'ఇంకేం కావాలి నా జన్మకి!' అనుకుంటున్నాను.

అలా రాత్రంతా ఒకటా రెండా ఎన్ని రాగాల్లోనో విహారం చేస్తున్నాడా వీణ పార్థసారధి. "ఇదిగో ఒరేయ్ వంశీ! నీకిష్టమైన కానడ రాగంరా... ఉదయ రవి చంద్రిక, అరె అడుగుతుంటావుగదా చారుకేశి," అంటా అపరాత్రి దాకా వాయిస్తా వుంటే మెట్ల దగ్గర చప్పుడు. తలతిప్పి చూస్తే అచ్చం వయసులో ఉన్నప్పటి గుమ్మడిగార్లా ఉండే ఫ్లూటు వాయించే నంజప్ప, ఆయనలా దిగిన కాసేపటికే వయొలిన్ పట్టుకుని నర్శిమ్మన్ దిగారు, తబలా వాయించడంలో మొనగాడైన పెద్ద ప్రసాదు.

ఇంక వీళ్లంతా దిగేటప్పటికి ఆ వెన్నెలా సంగీతం మిళితమైన అరకులోయ. కోట్లు గడించొచ్చు కానీ, ఎవరికి దొరుకుతుందీ రాత్రీ???

*

"రాజాగారు పిలుస్తున్నారు," అంటా వచ్చేడు అసిస్టెంటు సుందర్రాజన్.

దగ్గరకెళ్లి నిలబడితే, "ఇక్కడ రీలు చూసి, స్కోరు రాస్తుంటే బయటేం చేస్తున్నావు?" అన్నారు.

నవ్వివ నేను, "బయట వెన్నెల బావుందిగదా అనీ..." అన్నాను.

"ఆ భానుప్రియ డాన్స్ చేసే బిట్‌లో జతి సరిగా వినిపించలేదు," అన్నారు.

"శ్రీపద్మ అని డాన్స్ అసిస్టెంట్ ఉంది పంపిస్తాను," అంటా బయటికి పరుగెట్టేను.

*

సినిమా అంతా ఎంత ఆర్ద్రమైన ఆరార్‌తో నిండి పోతుందో ఆ విలన్ బెనర్జీ సీన్లలో దానికి మించిన హారర్ మ్యూజిక్‌తో చెలరేగిపోతుంది.

అదే ఆయన్తో అంటే నవ్వేస్తా, "మీ గురువు భారతీరాజా చేసిన మొదల్ మరియాదై (ఆత్మ బంధువు) నిజానికి నాకు నచ్చలేదు. కానీ దానికిచ్చిన ఆరార్ చూడు. పర్సనల్‌గా నాకు నచ్చడం వేరు, రీలు డిమేండ్ చేసిన ఏరియాలో మ్యూజిక్ ఇవ్వడం వేరు," అన్నారు.

"ఈ సినిమా కూడా మీకు నచ్చలేదుగదా?" అన్నాను.

ఏ జవాబూ ఇవ్వకుండా నవ్వేస్తా వెళ్లిపోయేరు.

రాత్రీ పగలూ మేం చేసిన పోస్ట్ ప్రొడక్షన్ పన్లయ్యేక ఫస్ట్ కాపీ వచ్చింది.

చాలామంది తర్వాత మల్లిఖార్జునరావును తీసు కొస్తే వచ్చి చూసిన రావుగోపాలరావుగారు, "మా గొప్పగా చూస్తూ లీనమైపోతుంటే ఆ విలన్‌గాడొచ్చి మొత్తం చెదరగొట్టేసేడు. అసలాడెక్కడ దొరికాడీళ్లకీ?" అనుకుంటా వెళ్లిపోయేరు.

ఒక ప్రముఖ నిర్మాతైతే, 'ఆవేశమంతా ఆలాపనేలే...' సాంగ్ తప్ప ఏముందా సినిమాలో?" అంటా పోయేరు.

హైదరాబాదులో చూసిన అక్కినేని నాగేశ్వర్రావు గారు, "రీ రికార్డింగ్‌లో ఇచ్చిన ఆ ముద్దుల సౌండ్లు చాలా చిరాకుపెట్టినియ్యి నన్ను," అన్నారు.


*

అత్యాశలు పెట్టుకున్న ఆలాపన సినిమా ఆవేళ రిలీజైంది.

ఆత్రంగా ఎదురుచూస్తున్న నా దగ్గరకొచ్చిన నిర్మాత అమరేంద్రరెడ్డిగారు, "ఇప్పుడే తిరుపతి నించి ఫోనొచ్చింది టెన్ వీక్స్ అంటున్నారు," అన్నారు.

ప్రసాద్ స్టూడియోలో తన మ్యూజిక్ కంపోజింగ్ రూమ్ ముందున్న సోఫాలో కూర్చున్న ఇళయరాజాగారి దగ్గరకెళ్లిన నేను, "టెన్ వీక్సంట," అన్నాను.

విన్న ఆయన ఆ బ్రౌన్‌కలర్ కర్టెన్ కొంచెం పక్కకి లాగి కనిపిస్తున్న అద్దంలోంచి ఆకాశాన్ని చూస్తా, "నాకు నమ్మకంలేదు," అంటా మెడిటేషన్ టైమవ్వడంతో లోపలికెళ్లి తలుపేసుకున్నారు.




ఆ మూసుకున్న తలుపునే చూస్తా ఆలోచిస్తున్నాను. చాలా ఆలోచిస్తున్నాను. తెగ ఆలోచిస్తున్నాను.

వెళ్లినాయన తిరిగి రావడానికి గంటపైనే పడ్తుంది.

'ఆ నవంబరు 13 రాత్రి ఆ అరకులోయలో జరిగింది ఆయనకి చెప్పాలి,' అనుకుంటా అక్కడే నిలబడిపోయాను.

ఐపోలేదింకా



WWW.TECHINSURANCEINC.COM

# YOUR EMPLOYEES HEALTH OUR PROMISE



HEALTH INSURANCE FOR IT COMPANIES

BUSINESS INSURANCE

VISITORS INSURANCE



MURALI TALLURI
FOUNDER
+1 (512) 917 - 8686
murali@techinsuranceinc.com

TECH INSURANCE AGENCY
EMPLOYEE BENEFITS & BUSINESS INSURANCE

(512) 917-8686
Fax:1-512-829-3488

Contact us:3000 Polar Ln, Unit#802
Cedar Park ,TX,78613

కవిత

# అంచులు చిరిగిన వెన్నెల

## ఆశారాజు

ఈ ప్రపంచం చాలా పెద్దది
ఎంత నడిచినా కాలం అంచు కనిపించదు

జీవితం చాలా చిన్నది
తనివి తీరడానికి వయస్సు సరిపోదు

వెళ్లే దారులు దొరకవు
వచ్చే మలుపు తెలియవు
మజిలీలు యెక్కడో కనిపించవు
మనిషి నీడకు, సాగే జాడకు
ప్రవాహంలా నిలకడ వుండదు

మనం యెక్కడ కలిసినా,
అపరిచితులుగానే దాటిపోతాం
ఎప్పుడు తలచుకొన్నా
బూజులు పట్టిన చందమామ వెనుక-
మసక మసక స్వప్నంలా అదృశ్యమవుతాం

ఇది మరిచిపోవడం కాదు
జ్ఞాపకం రాకపోవడం అసలే కాదు
ఇప్పుడు గుర్తుపట్టడం-
ఒక మరిచిపోయిన కళ!

వర్షంలో తడిసిన ముఖాలను,
మబ్బులు పట్టినపుడు దర్శించడం
చూపులకు, లోకులకు
వేకువ వెలుగులా సాధ్యం కాదు

ఒకరికొకరం-
అద్దం ముందు నిలుచుండి
జుట్టును సవరించుకొన్నట్లు
కాలాన్ని, దూరాన్ని సర్ది చూసుకోవడం



*హైదరాబాదును నిత్యం తన కవిత్వంతో శ్వాసించే ఆశారాజు ఇంతవరకూ 20 కవితాసంపుటాలు వెలువరించారు. త్వరలో మరో కవితాసంపుటి వెలువరించ నున్నారు. రెండు సంపుటాలు కన్నడంలోకి అనువాదమయ్యాయి. కొన్ని కవితలు ఇంగ్లీషు, హిందీ, తమిళంలోకి అనువాదమయ్యాయి. నివాసం హైదరాబాదు.*

www.digitaltimes.co

# What's Next For You?



**Leverage Our Digital Marketing Expertise for Your Business Evolution With The times**

- Content Marketing
- Position 0 & Next Gen SEO
- Lead Gen to Door Knocks
- E-commerce Multiplication

Encinitas, USA;  Hyderabad & Bangalore, India  |  hello@digitaltimes.co
**+91 98480 16666    +1 424-253-0800**



శ్రీ అట్లూరి & జలపతి

# 2023 మొదటి మూడు నెలలు... అనేక మైలురాళ్లు

ఆస్కార్ అవార్డ్‌తో తెలుగు సినిమా పేరు ప్రపంచ వ్యాప్తంగా మార్మోగింది. 2023 మార్చిలో తెలుగు సినిమా ఈ చరిత్ర సృష్టించింది. ఆర్ఆర్ఆర్ సినిమాలోని 'నాటు నాటు...' పాటకి ఆస్కార్ లభించింది. ఇలాంటి గొప్ప ఘటనతోపాటు ఈ 2023 మొదటి త్రైమాసికంలో మరిన్ని భారీ విజయాలు ఉన్నాయి. మొదటి మూడు నెలల్లో70 సినిమాలకు (అనువాద చిత్రాలు సహా) విడుదల అయ్యాయి. అందులో అరడజను చిత్రాలు బ్లాక్‌బస్టర్‌గా నిలిచాయి. ఇటు సినిమాల విజయంపరంగానూ, తెలుగు సినిమాకి గ్లోబల్‌గా గుర్తింపు రావడంలోనూ ఈ త్రైమాసికం సంతృప్తినిచ్చింది ఇండస్ట్రీకి.

***జనవరిలో సీనియర్లదే పైచేయి***

2023 మొదటి త్రైమాసికంలో అతిపెద్ద హిట్... వాల్తేర్ వీరయ్య. మెగాస్టార్ చిరంజీవి నటించిన ఈ సినిమా దాదాపు 135 కోట్ల (షేర్) అందుకొంది. ప్రపంచవ్యాప్తంగా ఈ మొత్తం వచ్చింది. వసూళ్ల పరంగా చిరంజీవి కెరీర్‌లోనే అతిపెద్ద హిట్ చిత్రం అని చెప్పొచ్చు. అంత పెద్ద విజయం సాధించింది వాల్తేర్ వీరయ్య. ఈ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 13న విడుదల అయింది.

విడుదలకు ముందు పెద్దగా అంచనాలు లేవు. అంతకుముందు చిరంజీవి నటించిన రెండు సినిమాలు పెద్దగా ఆడకపోవడం, పైగా చాలా క్రేజున్న బాలయ్య సినిమా పోటీలో ఉండడంతో వాల్తేర్ వీరయ్య సాదాసీదాగా మొదలైంది. కానీ మొదటి ఆట తోనే పాజిటివ్ టాక్ తెచ్చుకొని వేగంగా పుంజుకొంది. ఆ తర్వాత రెండు, మూడు వారాలు బాక్సాఫీస్ వద్ద ఊపేసింది. అలా 135 కోట్ల షేర్ అందుకొంది.

అఖండ వంటి సంచలన విజయం తర్వాత బాలకృష్ణ హీరోగా నటించిన చిత్రం కావడమే కాదు ఇటీవల కాలంలో టాక్ షో హోస్టుగా కూడా బాలయ్య కుటుంబ ప్రేక్షకులకు బాగా దగ్గర అయ్యారు. అందుకే, వీరసింహా రెడ్డి సినిమాకి ఎక్కువ క్రేజ్ దక్కింది. మొదటి రోజు కలెక్షన్లు అదుర్స్. అమెరికాలో ఏకంగా 7 లక్షల డాలర్లు వచ్చాయి ప్రీమియర్ షోతో. ప్రీమియర్ షోల పరంగా ఈ ఏడాది అత్యధిక వసూళ్లు అందుకున్న చిత్రం ఇదే. ఇక హైదరాబాద్‌లో కూడా ఉదయాన్నే షోలు వేశారు. అన్నీ హౌసుఫుల్. అయితే, మొదటి రెండు, మూడు రోజుల తర్వాత ఈ సినిమా ఊపు తగ్గింది. కథ, కథనాల్లో కొత్తదనం లేకపోవడంతో 70 కోట్ల వసూళ్లతో సరిపెట్టుకొంది.

జనవరి మొత్తంగా ఈ రెండు సినిమాలే విజయం సాధించాయి. సంక్రాంతి కానుకగా అజిత్ నటించిన అనువాద చిత్రం తెగింపు, విజయ్ హీరోగా రూపొందిన వారసుడు చిత్రాలు విడుదలయ్యాయి. కానీ ఇవి పెద్ద హిట్స్ అనిపించుకోలేదు. కాకపోతే,

రెండు చిత్రాలు అనువాద చిత్రాల స్థాయికి ఫర్వాలేదు అనిపించుకునే వసూళ్లే అందుకున్నాయి.

జనవారిలో సంతోష్ శోభన్ హీరోగా రూపొందిన కల్యాణం కమనీయంతో పాటూ సుధీర్‌బాబు హీరోగా నటించిన హంట్ కూడా భారీగానే విడుదలైంది. ఈ రెండు సినిమాలను పట్టించుకున్నవారు లేరు. సుధీర్ బాబు గేగా నటించడం ఒక పెద్ద సాహసమే. దాంతో, ఈ సినిమా విడుదలైన మొదటిరోజే ఫ్లాప్ టాక్ తెచ్చుకుంది. మాలికాపురం, సింధూరం, వాలంటైన్స్ నైట్- ఇలా పలు చిన్న చిత్రాలు విడుదలయ్యాయి. కానీ అన్నీ తుస్సుమన్నాయి. షారుక్‌ఖాన్ నటించిన పఠాన్ డబ్బింగ్ మూవీ మాత్రం తెలుగు రాష్ట్రాల్లో మంచి వసూళ్లు సాధించింది.

### *ఫిబ్రవరిలోనూ రెండే విజయాలు*

ఇక ఫిబ్రవరిలో కూడా రెండు చిత్రాలే సూపర్ హిట్ అయ్యాయి. అందులో మొదటిది... రైటర్ పద్మభూషణ్, రెండోది సార్.

ధనుష్ గ్లోబల్ లెవల్లో పరిచయం ఉన్న హీరో. తమిళ సినిమారంగంలో అగ్ర కథానాయకులలో ఒకరిగా కొనసాగుతున్న ధనుష్ మొదటిసారిగా నటించిన తెలుగు చిత్రం... సార్. తెలుగు దర్శకుడు వెంకీ అట్లూరి డైరెక్ట్ చేసిన ఈ చిత్రం విద్యావ్యవస్థ గురించి. కథ, కథనాల్లో పెద్ద గొప్పదనం లేదు కానీ కొన్ని సన్నివేశాలు బాగా ఆకట్టుకున్నాయి. దాంతో, ఈ సినిమా మంచి విజయాన్ని సాధించింది. తమిళంలో యావరేజ్ కాగా, తెలుగులో సూపర్ హిట్.

సుహాస్ హీరోగా నటించిన రైటర్ పద్మభూషణ్ సినిమాకి అయినా ఖర్చు... రెండు కోట్లు. ఈ సినిమాకి థియేటర్లోనే 5 కోట్ల రూపాయలు వచ్చాయి. అంటే చిన్న చిత్రం కానీ పెద్ద విజయం. విడుదలైన మొదటి ఆట నుంచి మంచి టాక్ వచ్చింది ఈ మూవీకి. కమెడియన్‌గానే కాకుండా కలర్ ఫొటో అనే సినిమాలో హీరోగా సుహాస్‌కి మంచి విజయాలు ఉన్నాయి. హీరోగా ఇది మరో బ్లాక్ బస్టర్.

ఈ రెండు సూపర్ హిట్‌లతో పాటు మరో చిత్రం 'బ్రేక్ ఈవెన్' అనిపించుకొంది. అదే కిరణ్ అబ్బవరం నటించిన వినరో భాగ్యము విష్ణు కథ. ఇదొక థ్రిల్లర్. ఈ సినిమాకి యావరేజ్ రేటింగ్స్ వచ్చాయి. టాక్ కూడా అలాగే వచ్చింది. సో... సినిమా ఫలితం కూడా అటు పూర్తిగా నిరాశపర్చకుండా, ఇటు ఆనందంతో గంతులెయ్యకుండా చేసింది. పెట్టిన డబ్బులు వచ్చాయి. అదే పదివేలు అనుకున్నారు తీసినవాళ్లు, చేసినవాళ్లు.



ఫిబ్రవరి మొదటివారంలో భారీ అంచనాల మధ్య విడుదలై ఘోరంగా అపజయం పొందిన చిత్రం... మైఖేల్. పాన్ ఇండియా చిత్రంగా అన్ని భాషల్లో విడుదల చేశారు. కానీ ఏ భాషలోనూ ఆడలేదు. సందీప్‌కిషన్ ఖాతాలో మరో అపజయం. అలాగే భారీ అంచనాల మధ్య విడుదలైన బుట్టబొమ్మ కూడా అట్టర్ ఫ్లాప్ అయింది. ఇది మలయాళంలో హిట్టైన ఒక సినిమాకి రీమేక్. ఈ సినిమా విడుదలకు ముందు దీనిపై భారీ అంచనాలుండేవి.

ఇక ఫిబ్రవరిలో అతిపెద్ద షాక్... కళ్యాణ్‌రామ్ ద్వారా దక్కింది. *బింబిసార* సినిమాతో గతేడాది కళ్లు చెదిరే హిట్ అందుకున్నారు కళ్యాణ్‌రామ్. దాంతో అమిగోస్ అనే సినిమాపై అంచనాలు ఏర్పడ్డాయి. పైగా ఇందులో కూడా ఒక పాత్రలో విలన్‌గా నటించారు కళ్యాణ్‌రామ్. కానీ కల్యాణ్‌రామ్ త్రిపాత్రాభినయం జనాలకు నచ్చలేదు. బోరింగ్‌గా తీసిన ఈ సినిమాని తిప్పికొట్టారు ప్రేక్షకులు.

*వేద, పాప్‌కార్న్, వసంత కోకిల, అల్లంత దూరాన, కోనసీమ థగ్స్, డెడ్ లైన్, మిస్టర్ కింగ్* లాంటి చిన్నాచితకా సినిమాలొచ్చినా ఏవీ నిలబడలేదు.

### వేసవిలో దసరా సంబరాలు

ఈమధ్య కాలంలో ఒక సంచలన చిత్రం అంటే... *బలగం*. మార్చి 3న విడుదల అయింది ఈ మూవీ. కమెడియన్‌గా పేరొందిన వేణు దర్శకుడిగా మారి తీసిన తొలి చిత్రం. దిల్ రాజు కూతురు హన్షిత, ఆయన సోదరుడి కొడుకు హర్షిత్‌లు తమ మొదటి ప్రయత్నంగా నిర్మించిన ఈ చిత్రం అందర్నీ ఆశ్చర్యపరిచింది. చివర్లో కన్నీళ్లు తెప్పించే ఈ సినిమాని మెచ్చుకొనివాళ్లు అరుదు. తెలంగాణ సంస్కృతిని అద్భుతంగా చూపించిన *బలగం* సహజంగానే తెలంగాణాలో కళ్లు చెదిరే వసూళ్లు అందుకొంది.



ఈ సినిమాకి రెండు, రెండున్నర కోట్లు అయి ఉంటుంది. థియేటర్లలో విడుదల కాకముందే నిర్మాతలు ఓటిటి, శాటిలైట్ రైట్స్ అమ్మి లాభాలు తెచ్చుకున్నారు. థియేటర్ల ద్వారా ఎంతో కొంత వస్తే చాల్లే అని విడుదల చేస్తే ఈ సినిమా థియేటర్ల ద్వారా ఏకంగా 13 కోట్ల రూపాయల (షేర్) వసూళ్లు అందుకొంది. అంటే బడ్జెట్‌కి నాలుగు, అయిదింతల డబ్బు థియేటర్ల ద్వారా వచ్చింది. ఇక క్రిటిక్స్ అందరూ మెచ్చుకున్నారు. మంచి రేటింగ్స్ ఇచ్చారు.

అన్నిటికన్నా పెద్ద సంచలనం... ఈ సినిమా ఇంకా థియేటర్లలో ఆడుతూనే ఉంది. మరోవైపు... అమెజాన్ ప్రైమ్‌లో కూడా స్ట్రీమ్ అవుతోంది. ఓటిటి వేదికపై లభ్యం అయినా కూడా థియేటర్లలో ఆడడం అనేది అరుదు. ఆ ఘనత ఈ సినిమా సొంతం. మరో విచిత్రం ఏంటంటే... అనేక తెలంగాణ పల్లెలలో తెరలు కట్టి అమెజాన్ ప్రైమ్ నుంచి ప్రదర్శించారు. ఇక రాజకీయ నాయకులూ సైతం తమ ప్రత్యర్థులను విమర్శించేందుకు ఈ సినిమాని వాడుకున్నారు. అంతటి సంచలనం సృష్టించింది.

మార్చి చివర్లో విడుదలై 2023 త్రైమాసికానికి ఘనమైన ముగింపు పలికిన చిత్రం... దసరా. నాని కెరీర్‌లోనే అతిపెద్ద హిట్‌గా అవతరించింది. కొత్త దర్శకుడు శ్రీకాంత్ ఓదెల తీసిన ఈ చిత్రం కథ సింగరేణి బొగ్గు గనుల నేపథ్యంగా సాగింది. తన కెరీర్‌లో మొదటిసారిగా తెలంగాణ యాసలో డైలాగులు చెప్పాడు నాని. అంతేకాదు, అద్భుతమైన నటనని ప్రదర్శించాడు.

ఈ సినిమాతో నాని అనేక మైలురాయిలు చేరుకున్నాడు తన కెరీర్‌లో. ఇది మొదటిసారిగా పాన్ ఇండియా లెవల్లో ఐదు భాషల్లో విడుదలైంది. నానికి మొదటి పాన్ ఇండియా చిత్రం. తెలుగు తప్ప ఇతర భాషల్లో ఆడలేదు. అయితే, ఆయన కెరీర్‌లోనే మొట్ట మొదటిసారిగా ఒక చిత్రం 100 కోట్లపైగా గ్రాస్ వసూళ్లు అందుకొంది. అలాగే, అమెరికాలో ఈ సినిమా 2 మిలియన్ డాలర్ల వసూళ్లు పొందింది. ఇది కూడా నాని కెరీర్‌లో మొదటిసారి.

అలాగే, నాని మాస్ సినిమాల్లో మెప్పించలేడు అన్న విమర్శ కూడా పటాపంచలు అయింది. ఇలా దసరా ఈ ఏడాది పెద్ద హిట్స్‌లో ఒకటిగా నిలిచింది.

యువ హీరో విశ్వక్‌సేన్ దాస్ కా ధమ్కీ విషయంలో చేసిన హడావిడి అంతా ఇంతా కాదు. అతనే హీరో, అతనే దర్శకుడు. నిర్మాణం ఆయనదే. సో, ఆల్ ఇన్ వన్ అయి తెలుగు రాష్ట్రాల్లో ఉన్న అనేక నగరాలు, పట్టణాలు తిరిగి ప్రచారం చేశాడు. హంగామాకి తగ్గట్లే ఓపెనింగ్స్ భారీగా వచ్చాయి. అయితే, సినిమాలో దమ్ము లేదు. దాంతో, అది నిలబడలేదు. పెట్టిన పెట్టుబడి తిరిగి రాలేదు థియేటర్లలో. కానీ, ఓటిటి, శాటిలైట్ హక్కుల రూపంలో ఈ సినిమా గట్టెక్కింది. ఓవరాల్‌గా యావరేజ్ మూవీ.

ఈ రెండు బ్లాక్ బస్టర్లు, ఒక యావరేజ్ సినిమాతో మార్చి నెల ఘనంగా ముగిసింది. వీటితో పాటు మరో 20 సినిమాలు కూడా మార్చిలో విడుదల అయ్యాయి. ఒకప్పుడు దర్శకుడిగా తెలుగు సినిమా రంగాన్ని ఏలిన ఎస్వీ కృష్ణారెడ్డి చాలా గ్యాప్ తర్వాత ఒక సినిమా తీశారు. అదే ఆర్గానిక్ మామ హైబ్రిడ్ అల్లుడు అనే చిత్రం. బిగ్ బాస్ కార్యక్రమంతో పాపులరయిన సోహెల్ ఈ సినిమాలో హీరోగా నటించారు. పాత కాలపు పద్ధతిలో ఎస్వీ కృష్ణారెడ్డి తీసిన ఆ సినిమాని చూసేందుకు జనం ఇంట్రెస్ట్ చూపలేదు.

అలాగే క్రియేటివ్ డైరెక్టర్‌గా పేరొందిన కృష్ణవంశీ కూడా ఎస్వీ కృష్ణారెడ్డిలాగే చాలా గ్యాప్ తర్వాత సినిమా



తీశారు. ఆయన తీసిన చిత్రం... *రంగమార్తాండ.* మరాఠీలో ఎంతో పేరు తెచ్చుకున్న నటసమ్రాట్ అనే సినిమా ఆధారంగా ఆయన తీసిన చిత్రంలో ప్రకాష్ రాజ్, బ్రహ్మానందం, రమ్యకృష్ణ నటించారు. ప్రకాష్ రాజ్, బ్రహ్మానందం నటనకి బాగా పేరు వచ్చింది. క్రిటిక్స్ మంచి రేటింగ్ ఇచ్చారు. మనసులను కదిలించే సినిమా అని సోషల్ మీడియా జనం ప్రకటించింది. కానీ, జనం మాత్రం థియేటర్ వైపు చూడలేదు.

ఇక మంచి దర్శకుడిగా పేరొందిన శ్రీనివాస అవసరాల తీసిన ఫలానా అబ్బాయి ఫలానా అమ్మాయి సినిమాని కూడా జనం రిజెక్ట్ చేశారు. సహనానికి పరీక్షలా సాగతీతగా సాగిన ఈ సినిమాకి బాగా నెగెటివ్ మార్కులు వచ్చాయి. దాంతో ఘోరంగా పరాజయం పొందింది. అలాగే కేజీఎఫ్ స్ఫూర్తితో, ఉపేంద్ర హీరోగా తీసిన కన్నడ మూవీ కబ్జ తెలుగులో కూడా అదే పేరుతో భారీ ఎత్తున విడుదలైంది. కానీ దారుణమైన పరాజయం చూసింది కబ్జ.

రిచి గాడి పెళ్లి, ఇన్ కార్ లాంటి సినిమాలు కూడా అలా వచ్చినట్లే వచ్చి వెళ్లాయి. ఆది సాయి కుమార్ హీరోగా నటించిన క్రైమ్ థ్రిల్లర్ సీఎస్ఐ సనాతన్ కూడా అట్టర్ ఫ్లాప్ అయింది. మిస్టర్ కల్యాణ్, దోచేవారెవరు లాంటి సినిమాల పరిస్థితి అంతే.

ఫైనల్‌గా చెప్పాలంటే మూడు నెలల్లో ఆరు చిత్రాలు విజయాలు సాధించాయి. ఒక రెండు యావరేజ్ అనిపించుకున్నాయి.

# WE ARE LOOKING

CURIE LEARNING

*learning with the leader ...*

## for FRANCHISEE PARTNERS



Curie Learning is a leading provider of customized after school learning programs for students Pre-K through high school.

**Our Programs:**

- K to Grade 7 Advanced Math & English program
- Specialized coaching for Magnet / Gifted and Talented School Entrance
- SAT / PSAT / ACT Specialized Coaching
- Creative English Writing
- Competitive Math Coaching
- S T E M Programs and other Academic Camps

### OTHER LOCATIONS

| | |
|---|---|
| Gainesville - VA | gainesville.va@curielearning.com |
| Ellicott City - MD | ellicottcity.md@curielearning.com |
| German Town - MD | germantown.md@curielearning.com |
| Edison - NJ | edison.nj@curielearning.com |
| Exton - PA | exton.pa@curielearning.com |
| Cumming - GA | curie.atlanta@gmail.com |
| Frisco - TX | frisco.tx@curielearning.com |
| Troy - MI | troy.mi@curielearning.com |
| Plymouth - MN | plymouth.mn@curielearning.com |
| Richmond - VA | richmond.va@curielearning.com |
| Apex - NC | apexcurie@gmail.com |
| Sunnyvale - CA | sunnyvale.ca@curielearning.com |

To know more about franchisee opportunity write to :

**rao@curielearing.com**

**or call on**

**703 582 0436 or 703 762 6120**

**Corporate Centers**

HERNDON.VA : herndon.va@curielearning.com
SOUTHRIDING.VA : southriding.va@curielearning.com
ASHBURN.VA : ashburn.va@curielearning.com

www.curielearning.com

**One stop solution for your child's academic needs...**